
# ధన్యజీవి

ఆర్.కె. జయలక్ష్మి



వాకిట ప్లీమత్ కారు ఆగింది. ఉషారాణి కారు దిగి గుమ్మంలో అడుగు పెట్టింది. లోపల అంతా మసకగా వుంది. తలుపులు అన్నీ బార్లా తెరచి వున్నయ్. ఆమె రెండడుగులు లోపలకు వేసి మూల నున్న ఎలక్ట్రిక్ స్విచ్ వేసింది. ఇంట్లోని లైట్లన్నీ వెలిగాయి. విద్యుద్దీపకాంతిలో రాణిగది అంతా కలయచూసింది. గిరిధర్ గదిలో ఒక మూలగా పడక కుర్చీలో పడుకొని వున్నాడు. అతడు ముఖంపై పేపర్ కప్పు కొనుటవల్ల నిద్రిస్తున్నదీ,లేక మెళకువగా వున్నదీ తెలియుటలేదు.

రాణి వయ్యారంగా నడుస్తూ గిరిధర్‌వద్దకు వచ్చింది. ఆమె తన చేతిలో వున్న వ్యానిటీ బ్యాగు ప్రక్కనున్న టేబుల్‌పైనుంచి మెల్లగా అతని ముఖంపై నున్న పేపర్‌ను తొలగించింది. గిరిధర్ కళ్లు మూతలుపడి వున్నయ్. నిద్ర పోతున్నా అతని ముఖాన్నావరించిన విషాద ఛ్ఛాయలు కరిగిపోలేదు. కళ్లనుండి ధారా పాతంగా ప్రవహించిన కన్నీటి చారలు ఇంకా పూర్తిగా మాయలేదు. అతని స్థితి అర్ధంచేసు కోను ఆమెకు ఎక్కువ కాలం పట్టలేదు.

అతని దీనావస్థ చూసి ఆమె హృదయం ద్రవించింది. దుఃఖంతో ఆమె హృదయం బరువెక్కింది. ఆమె నయనాలు అశ్రుపూరితా లయినయ్. నోటమాట పెగలటములేదు. ప్రయత్నించి నోరు విప్పితే ఏడ్పుతప్ప మాటలు రావని ఆమెకు తెలుసు. అందుకే ఆమె పైకి చూస్తూ కళ్ల నీళ్లు కళ్లనే క్రుక్కుకొని తనను తానే సంబాళించుకొని మెల్లగా తన ముంజేతి వ్రేళ్లతో అతని చెక్కిళ్లను స్పృశించింది.

ఆ వెచ్చని స్పర్శతో అతనికి మెళకువ వచ్చింది. భగభగా మండే అతని కళ్లు బరువుగా తెరిపిళ్లు పడ్డయ్. మూర్తీభవించిన సానుభూతిలా రాణి అతనికి ఎదురుగా కనిపించింది. క్షణంలో అతడు తన నిజస్థితిని గుర్తించి సిగ్గుతో కుంచించుకు పోయాడు.

ఆమె మాట్లాడలేదు.

''అలా కూర్చో రాణి'' ప్రక్కనున్న కుర్చీ చూపించాడు.

ఆమె కుర్చీలో కూర్చోలేదు. ఎదురుగా గోడ ప్రక్కన వున్న పుస్తకాల బీరువా దగ్గరకు వెళ్లి బీరువా తెరచింది.

''ఎంతసేపయింది వచ్చి.'' అతనే ప్రశ్నిం చాడు.

''ఇప్పుడే'' ఆమె కిన్నెర కంఠం రాసుకు పోయింది.

''ఎంతసేపని నిలుచుకోగలవు. కూర్చో''

రాణి దగ్గరగా వున్న ఒక కుర్చీని లాగుకొని పుస్తకాల బీరువాకు ఎదురుగా కూర్చున్నది. గిరిధర్‌కు ఆమె వీపు మాత్రం కనిపిస్తోంది. ఆమె ముఖ కవళికలను బట్టి మాట్లాడాలను కొన్న అతనికి, ఆమె పుస్తకాల బీరువాకు అభి ముఖంగా కూర్చోవటం నిరాశ కలిగించింది.

కొంతసేపు ఎవరూ మాట్లాడలేదు. ప్రసంగం ఎలా మొదలుపెట్టాలా అని ఇద్దరూ లోలోన మథనపడుతున్నారు. గడియారం టిక్‌టిక్ అన్న శబ్దం తప్ప గది అంతా నిశ్శబ్దం. ఆమె చూసిన పుస్తకాలనే చూస్తున్నది. అతడు పైకి చూస్తూ ఇంటి దూలాలు లెక్కపెడుతున్నాడు. అతని దృష్టి పై కప్పునుండి గోడపైకి ప్రాకింది. గోడ గడియారంలో ఆరున్నర అయింది.

''గడువు అప్పుడే రెండు రోజులు గడిచి పోయాయి. ఇంక మిగిలింది ఒకే ఒక్క దినం దినమంటే ఎంత— ఇరవై నాలుగు గంటలు'' అన్నది రాణి నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ.

''అవును'' అని వూరుకొన్నాడు ముక్తసరిగా.

''అవును అంటే ప్రయోజనం లేదు. నీవంటి విజ్ఞునకు ఇలాంటి చిన్న సమస్యను తీర్చను రెండు రోజులు అవుసరంలేదు అని నావుద్దేశ్యం.''

''నిజమే — కాని ఈ విషయములో ఎంత ఆలోచించినా మార్గమే కనిపించటములేదు''

''అవునవును. మార్గమెలా కనిపిస్తుంది. సంకల్పం వుంటే సాధించలేనిదేమీ లేదు. ఇంతకూ నీలో దృఢ సంకల్పం లేదు. అయినా వుండలేక నేను నీవెంట పడి ఏడవాల్సిందే కాని నీకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదు— అవునుకదూ?'' అన్నది నిష్ఠూరంగా.

''ఆమాట అనకపోతే......'' అంటూండగానే ఇంట్లో పసిపిల్ల కెవ్వు కెవ్వున ఏడ్వటం మొదలు పెట్టింది. ఆ పిల్ల ఏడ్పులో అతని చివరి మాటలు ఆమెకు స్పష్టంగా వినిపించలేదు. అంతటితో వారి సంభాషణ కూడా ఆగిపోయింది. ఇంట్లో పాపాయి మాత్రం గుక్కపట్టి ఏడుస్తున్నది.

పాపాయిని ఓదార్చను గిరిధర్ ఇంట్లోకి వెళ్లాడు. అది చూసి రాణి బయటకు వెళ్లి కారు స్టార్టు చేసింది. కారు హారన్ మోతతో పాపాయి ఏడ్పు కలసిపోయింది.

గిరిధర్ పాపాయిని సముదాయించి తిరిగి వచ్చేటప్పటికి రాణి కనిపించలేదు. అతని నవ నాడులు క్రుంగిపోయాయి. బయటకు వెళ్లి చూశాడు. కారు కనిపించలేదు. బయట అంతా చీకటి మయం. హృదయం అంతా గాఢాంధ

కారం. అతడు స్వతంత్రంగా ఆలోచించడం మానివేశాడు. రెండురోజులుగా అతనిలో ఆలోచనా శక్తి పూర్తిగా అణగారి పోయింది. ఇతరులు చెప్పింది తను ఆచరించలేకపోతున్నాడు. తనంత తనకు మార్గమేమీ బోధపడటములేదు. చీకట్లు కమ్మిన మనసుకు వెలుగులందించాల్సిన సమయం వచ్చింది. సిగరెట్ టిన్‌లో నుండి ఒక సిగరెట్ తీసి, వెలిగించి మెల్లగా పొగ పీల్చి వదులుతూ, పడక కుర్చీలో జారగిలపడ్డాడు. అనుకోకుండానే అతని మనసు అతని వయసును ఐదుసంవత్సరాలు వెనుకకు జరిపింది.

అప్పటికి అతని వయస్సు ఇరవై సంవత్సరాలు. బి. ఎ. మొదటి సంవత్సరం పూర్తిచేసి రెండో సంవత్సరంలోకి దూకాడు. మొదటి సంవత్సరంలో చదువు అంటే 'ఏదో కాస్త శ్రద్ధ వుండేదికాని రెండవ సంవత్సరంలో అదీ లేకుండా పోయింది. నామకా కాలేజీకి వెళుతుండేవాడే కాని, చదువుపై పూర్తిగా నిర్లక్ష్యం ఏర్పడ్డది. ఎక్కువ కాలం అతను చిత్రలేఖనంలోనే గడిపేవాడు. చక్కని రంగులతో అద్భుతమైన చిత్రాలను చిత్రించేవాడు. ఎంత మంచి చిత్రాన్నయినా వేసి మూల పడేస్తాడే కాని ఎగ్జిబిషన్సుకూ, పత్రికలకూ పంపి పేరు ప్రఖ్యాతులూ, వాటితోపాటు ధనార్జనా, చేయాలని అతనికి లేదు. అంతమాత్రాన అతడు ఆశయము లేకనే అంత కృషి చేస్తున్నాడనడానికి వీలులేదు. ఏనాటికయినా తాను ఒక గొప్ప చిత్రకారుడయి రవివర్మను మరిపించాలని అతని సంకల్పము. ఆ మహత్తర ఆశయ సిద్ధికై అతడు మనసును చిత్రలేఖనంపై కేంద్రీకరించి చదువుకు స్వస్తివాచకం చదివి రాత్రింబగళ్లు కష్టపడుతున్నాడు.

అప్పట్లో అతడు డాక్టర్ సుదర్శన్ ఇంట్లో వుంటున్నాడు. ఉషారాణి డాక్టర్ గారి ఏకైక పుత్రిక. వయస్సులో ఆమె గిరిధర్ కన్నా ఒకటి రెండు సంవత్సరాలు చిన్నది అయినా ఇద్దరూ క్లాస్‌మేట్సు. గిరిధర్ ఎప్పుడూ ఒక గదిలో కూర్చుని బొమ్మలు వేస్తూ వుండేవాడు. రాణి అతనిని పుబ్బించి, కవ్వించి, బొమ్మలు గీయిస్తుండేది. ఇద్దరూ చాల చనువుగా కలసి మెలసి తిరుగుతూ వుండేవారు. ఈడూ జోడూ అయిన ఆ జంట అలా కలసి మెలసి తిరుగుతూ వుంటే చూసి సుదర్శనం ఎంతో ఆనందపడేవాడు.

సుదర్శనం ఒకరోజున రాణిని పిల్చి "ఏమమ్మా! ఈడువచ్చిన పిల్లలు ఇలా ఎంతకాలం అని తిరుగుతూ వుంటారు. మనకేమీ అభ్యంతరం లేకపోయినా లోకానికి వెరవాలిగా? మీ ఇష్టం అయితే త్వరలో ఆ మూడు ముళ్ళూ వేయిస్తాను. ఆ పైన మీ ఇష్టం" అన్నాడు.

కాలి బొటనవ్రేలు నేలరాతి బండపై రాస్తూ "మాదేముంది నాన్నా! అంతా మీ ఇష్టం" అన్నది సిగ్గుతో తలవంచుకొని.

"సిగ్గుపడతావెందుకమ్మా! నాదగ్గర నీకేం సిగ్గు తల్లీ. మీ ఇష్టమే నా ఇష్టం.

"లేదునాన్నా! ఇంకా చదువుకూడా పూర్తి కాలేదు. పెండ్లికి ఇంత తొందరెందుకా అని."

"అలా అనకు తల్లీ! నేనేమో పెద్దవాడినై పోతిని. తల్లీ తండ్రీ రెండూ నేనేనాయె — అమ్మయినా జీవించి వుంటే నాకీ బాధలు కొంత వరకు తప్పేవి" అంటూండగానే అతని గొంతు దుఃఖంతో పూడిపోయింది. కళ్లనిండా నీరు కమ్మింది.

"చదువు పూర్తి అవగానే చేసుకొంటాం నాన్నా — మీరు అనవసరంగా బాధపడకండి— మీరలా వుంటే నాకెందుకో భయంగా వుంటుంది."

వెంటనే సుదర్శనం తనకు తాను సంబాళించుకొని "అయితే అంతా ముందే అనుకొన్నారన్నమాట" అన్నాడు సజలనేత్రాలతో చిరునవ్వు నవ్వుతూ.

"అదేమీకాదు. అయినా గిరిధర్ నను వీడి వుండడు. ఏనాడూ నామాట కాదనడు. అదే నాధైర్యం అన్నది.

"సరే మీ ఇష్టం" అని మేగజైన్ చదువుకొంటూ కూర్చున్నాడు.

"టయిమయిందినాన్నా" అంటూ రాణి కాలేజీకి వెళ్ళిపోయింది.

గిరిధర్‌పూర్తిగా చదువుమానివేశాడు. రాణి ఎంత చెప్పినా అతనిమనస్సుచదువుపైకి మరల్చలేకపోయాడు. రాత్రింబవళ్లు అతడుచిత్రలేఖనంలో మునిగితేలుతున్నాడు. ఎక్కువకాలం అతను ఒంటరిగానే వుంటున్నాడు. రాణిమాత్రం బి. ఏ. అయినా పూర్తిచేయాలని పట్టుదలతో చదువుతూవున్నది.

కొన్నిరాత్రులు నిద్రమాని ఒక సుందరిని సర్వాంగసుందరిగా చిత్రించాడు. దానిని చూసిన ప్రతివారూ ముగ్ధులైపోతున్నారు. ఆ చిత్రాన్ని పత్రికలకయినా పంపమని స్నేహితులు ప్రోత్సహించారు. కాని దానిని గడపదాటనీయలేదు.

రాణి బలవంతం చేసినమీదట ఒకసారి ఆ చిత్రాన్ని ఎగ్జిబిషన్‌కు పంపారు. ఆ ఎగ్జిబిషన్‌లో గిరిధర్‌చిత్రానికి అఖండవిజయం లభించింది. ఆచిత్రాన్ని ఫోటోలుతీసి పత్రికలు ప్రకటించాయి ఆనాడు ఒక అద్భుతచిత్రకారుడు అజ్ఞాతవాసం నుండి బయటపడ్డాడు. అని పత్రికలు ఎంతగానో కొనియాడినవి. అతనికి ప్రభుత్వంనుండి పారితోషికం లభించింది. ఆ విజయంతో అతడుచిత్రలేఖనములో మొదటసోపానాన్నిదాటిరెండవదానిపై అడుగు పెట్టాడు.

గిరిధర్‌విజయాన్నిఉషారాణి తనదిగానేభావించి సంతోషవీచికలలో తేలిపోయింది.

సాయంకాలం అయిదుగంటలకు ఉషారాణి కాఫీ తీసుకొచ్చింది. గిరిధర్ ఇంకా ఏదోచిత్రానికి రంగుకుంచెతో జీవాన్నిపోస్తున్నాడు.

"అస్తమానం ఇలా బొమ్మలతోకాలంగడిపితే ఇంక అయినట్టే. త్వరగాచేతులు కడుక్కొని కాఫీ త్రాగు— నాన్నగారు అలా షాపుకుదాకా వెళ్ళి వద్దామంటున్నారు— కారుకూడా సిద్ధంగా వుంది."

"నాన్నగారన్నారా లేక రాణీగారి హుకుమా?" చేతిలోని కుంచె కేన్‌వాస్‌పై ఆడుతూనే వున్నది.

"ఇష్టంలేకపోతేరాబోకు— కాని ఎందుకీకోపంటూ ప్రశ్నలు— కాఫీ ఇక్కడ పెడుతున్నా— చల్లారిపోతుంది. దొరగారు త్వరగా తీసుకు త్రాగండి' అంటూ కాఫీ టేబుల్‌పై పెట్టింది.

"కోపం ఎప్పుడూ ముక్కుమీదనేకూర్చుని వుంటుంది. ఎప్పుడు ఎవరిపైకి దూకుదామాఅని అన్నాడు. కుంచెచేతిని ముందుకుపెట్టివెనుకకు తిరిగి.

నాకేం కోపం లేదు" అన్నది చిరాకుగా.

"అయితే ఎందుకా చిరాకు"

"తమకెందుకో అంత పరాకు?"

"పనిచేసేవారిమనస్సు పనిమీదే లగ్నమైవుంటుంది. అలాంటప్పుడు ఇతరులకు పరాకుగానే కనిపించి చిరాకులెత్తిస్తుంది. అందులో నీబోటి ముక్కోపికి... ......"

"ఇంతకూ తమరు వస్తారా? రారా?"

"బొమ్మసాంతంకావాలి" అంటూ కాఫీగ్లాసు తీసుకొన్నాడు.

"అయితే ఈనాటికి. . . . . ." అర్ధోక్తిలో ఆపింది

"అవునన్నట్లే"

"ఇదేమీ క్రొత్తకాదు— వస్తా— నీవు మాత్రం ఆ చిత్రాలవే పెండ్లాడి వాటితోనే జీవించు— హాయిగా వుంటుంది. " అంటూ నవ్వుతూ రెండడుగులు వేసింది.

"ఆగు రాణీ" ఆమె వెను తిరిగింది.

"నీవు నాకొరకు చాలా శ్రమపడుతున్నావ్— నీఋణం ఎలా తీర్చుకోగలనో?"

"నా ఋణం అంటూ ఏదయినావుంటే అది తీర్చుకోలేనేమోనని మీరు అంతగా బెంగపడనవసరంలేదు. అయినా మీరు నాకు ఋణపడటం ఏమిటి" అంటూ నవ్వుతూ వెళ్ళిపోయింది.

ఆమె అటువెళ్లగానేగిరిధర్ చేతిలోనిఖాళీగ్లాసు క్రిందపెట్టి రంగులు కలుపుకొంటున్నాడు. ఏ రంగు ఎన్నిపాళ్ళుకలిపితే చిత్రం మనోహరంగా తయారవుతుందా అని ఆలోచనలతో ఆలయిస్తున్న అతనిచెవులకు "గిరిధర్‌గారి ఇల్లు ఇదేనాండి" అన్న కోమలి కంఠం వీణానాదంలా సోకింది. కలుపుతున్నరంగులను అక్కడేవదలి చెంగున లేచి వాకిట్లోకి వచ్చాడు. ఎదిరోకొంతదూరంలో ముగ్గురు యువతులు నిలబడిఎవరోదారినిపోయే దానయ్యని నిలవేసి"అయితేవారు ఈ ఇంట్లోనే వున్నారా" అని అడుగుతున్నారు. అతడు చిరాకుగా వున్నారో లేదో వెళ్ళి కనుక్కోరాదూ" అంటూ తలకూడా పైకిఎత్తకుండా తనదారిని తనువెళ్లాడు.

గిరిధర్ వాకిట్లో నిలబడి చూస్తున్నాడు. ఆ ముగ్గురు యువతులూ తనవైపే ఎన్ను



న్నారు. ముగ్గురూ యవ్వనంలో మిస మిసలాడు తున్నారు. వారు ధరించిన ఆధునిక దుస్తులు సంధ్యారాగంలో మిల మిలా మెరసిపోతున్నయ్. వారు దగ్గరకు వచ్చారు. అందులో ఒక అమ్మాయి తనకు సుపరిచితలా కనిపించింది కాని ఎక్కడ ఎప్పుడు చూసిందీ అతనికి గుర్తులేదు. అసలు చూడను కూడా చూడలేదేమో.

"మీరేనా ఆర్టిస్టు గిరిధర్ గారు" అన్నది ఒక రెండు జడల అమ్మాయి.

ఈ అనామకునికికూడా ఇంత ప్రచారమా! అస్సలింతకీ యీ యువతులకు ఎందుకో అర్థం కాక, సరిగా ఆలోచించలేక నిలబడి వున్నాడు నిర్వికారంగా.

"కనిపించటంలా ముఖం చూస్తే — ముక్కూ మొహం అంతా టెక్నికలర్ సినిమా స్క్రీన్‌లా" అన్నది ఇంకో యువతి.

చిత్రాభ్యాసం వల్ల ఏమయినా రంగులు ముఖానికి అంటుకున్నవేమోనని గిరిధర్ పైనున్న టవల్‌తో ముఖం తుడుచుకొంటూ "ఆ. నేనే గిరిధర్ను" అన్నాడు.

తర్వాత వారిమధ్య ఒక్క నిమిషం నిశ్శబ్దంతో ఘనీభవించింది.

"రండి లోపలకు" అన్నాడు అతడే ముందుగా ఎంత అల్లరి చేసినా తన ఇంటికి వచ్చినవారికి తాను మర్యాదచేయక తప్పదు.

అతడు ప్రక్కకు తొలిగాడు. వారు ముగ్గురూ లోపలికి వచ్చారు. గిరిధర్ వారికి కూర్చోమని చెప్పి తానొక స్టూల్ లాక్కొని కూర్చున్నాడు. వారు ముగ్గురూ ఒకరి ముఖం ఇంకొకరు చూసుకొంటూ తలొక కుర్చీలో కూర్చున్నారు.

"ఇంతకూ మీరు ఎందు కొచ్చారో చెప్పారు కాదు" అంటూ సిగరెట్ ఒకటి తీసి వెలిగించు కొంటున్నాడు.

"ఏమీ లేదు. మీ చిత్రాలు చూసి వెళదామని వచ్చాం" అంది సరళ తనకు ఎదురుగా గోడపై వ్రేలాడుతున్న చిత్రాలను చూస్తూ.

"పిల్లికొచ్చి ముంత దాయటం నాచేతకాదు. ఎందుకా ముఖప్రీతి మాటలు!" అంటూ చుర చురా చూసింది కమల.

"ఇంతకూ మీకు వీరిని పరిచయం చేశాను కాను — క్షమించండి — నాపేరు జలజ — మీ ఎదురుగా వున్న అమ్మాయి కమల ఆ ప్రక్క ఆమె సరళ. ముగ్గురమూ లేడీస్ కాలేజిలో బి. ఏ. ఫస్టియర్ చదువుతున్నాం. ఇంక మీ విషయం వారికి తెలియంది కాదు." అంటూ జలజలా జల ప్రవాహంలా మాటలు దొర్లించి వూరుకుంది జలజ. ఆమె తనను గురించీ, సరళను గూర్చి చెపుతున్నా గిరిధర్ మాత్రం తన దృష్టిని పైనుండి కదల్చలేకపోయాడు. కమల ఏమి అడగాలా అన్న ఆలోచనలతో సత మతమై పోతూన్నది.

"మా కమల ఏదో మిమ్మల్ని అడగాలని వచ్చింది" అంది సరళ.

"నన్నా! అడగమనండి"

"వియ్యానికి అనుకోనేరు — కాదు కాదు — కయ్యానికే సిద్ధపడి వచ్చాం" అంది జలజ.

"జలజా! అతిగా వాగటం అతివలకు అంత మంచిది కాదు" అంది కమల కోపంగా.

"ఈ మధ్య మీకు ప్రాసలు చాల బాగా పడు తున్నయ్ కాస్త భావకవిత్వమన్నా వ్రాయ కూడదూ?"

"చెప్పేది నీకే కాస్త నోరు మూసుకొని వూరుకో" అంది సరళ.

"అయితే నేను నోరు మూసుకొని కూర్చుంటాను. మీ సిద్ధాంత రాద్ధాంతాలతో నాకేమీ పనిలేదు— మీరే సంప్రతింపులు జరుపుకోండి. తీరామోసి సంధి అంటూ ఏదయినా జరిగితే కావాలంటే షరతులు లేకుండా సాక్షిగా సంతకం పెడతా."

వాళ్ల మాటలు ధోరణి అర్థంకాక ఆలోచిస్తూ కూర్చున్నాడు గిరిధర్.

"ఏమండీ! మీరు నన్నెక్కడయినా ఇదివరకు చూశారా? అంది కమల చిరాకుగా.

అనుకోని ప్రశ్న. అది అర్థంకాని ప్రశ్నగా మారి గిరిధర్ను అమాంతం అనుమానాలతో ముంచి ఎత్తింది. ఏమిటీ ప్రశ్న? తాను పూర్వం చూస్తే చూసి వుండవచ్చు లేకపోతే లేదు. దానితో వీరికేమి సంబంధం. దీనిలో ఏదో కీలకం వుంది. ఈ కుంభకోణం ఏమిటో తేల్చుకోవాలి అని" అయితే మీరు నన్నిదివరలో ఎక్కడయినా చూశారా?" అని ప్రశ్నించాడు.

కమల అరికాలు మంట నెత్తికెక్కింది. అయినా సమయం కాని సమయం అని తనకుతానే సంబాళించుకొని "కొంటెతనంగా మాట్లాడటం నాకూ తెలుసు— మేము వచ్చిన పనివేరు మీతో వేళాకోళాలు ఆడను రాలేదు" అంది కమల.

గిరిధర్ ఆమెవంకే చూస్తున్నాడు. ఆమె ముఖం కోపంతో కందగడ్డలా ఎర్రగా కంది పోయింది. మిల మిల మెరిసే ఆమె కళ్ళు నీరు క్రమ్మాయి. ఆమెను చూస్తే గిరిధర్కు జాలికలిగింది. అయినా తాను తగ్గటం శ్రేయ

క్కారం కాదని నాకు మీతో చెప్పవలసిన అవసరం వ్యవధిలేదు. ఆ సంగతి మీరు తెలిసి కోవటం కూడా చాల అవసరం'' అన్నాడు గంభీరంగా.

మాటలు సౌమ్యంగా వున్నా ఆమె లేత హృదయానికి ములుకులులా గుచ్చుకొని బాధపెట్టేయి. ఆమె ఆలోచించింది. అతనిని బెదిరించి తాను సాధించగలిగిందేమీ లేదు.

''మిమ్మల్లను ఇదివరకు ఎక్కడా చూడ లేదు మీరు నన్నేమయినా చూశారా?'' అన్నది సౌమ్యంగా.

ఈసారి ఆమె కంఠం సహజంగా మృదువుగా కోమలంగా పలికింది.

''మీరంతా కలసి ఏదో పెద్ద ఎత్తునే నాపై దాడి తీసినట్లున్నారు. కారణం తెలియకుండా మీరడిగే ప్రశ్నకు సమాధాన మివ్వదలచలేదు క్షమించండి'' అన్నాడు గిరిధర్.

''అయితే మీరు వ్రాసిన చూచెదవేలనో చెలియ!'' అన్న చిత్రాన్ని ఎవరిని చూసి వ్రాశారు. అన్నది కమల వుక్రోషంతో జారిపోతూన్న షిఫాన్ పమిటను పైకిలాగికొంటూ.

''అది నావూహా చిత్రం. ఆమె ఎంతకాలం గానో నా వూహలలో వుండి రూపురేఖలు దిద్దు కొని చివరకు ఆ సుందర రూపం ధరించి నిల చింది. నేను ఎవ్వరినీ చూసి వేసిన చిత్రం కాదు — కాని......'' అని నవ్వుతూ కమల సుందర వదన కమలంలోకి చూస్తూ ఆర్ధోక్తిలో ఆగిపోయాడు.

''కాని మీరు మా కమలను చూసినమీదట ఆమెనే చిత్రించాను కదా అని అనుకొంటున్నారు కదూ'' అని పూరించింది జలజ.

''అలాకాదు తన వూహాసుందరి వూహల లోనే కాక ప్రత్యక్ష జీవితంలో ప్రత్యక్షమయిం దేమిటా అని ఆశ్చర్యం వేసివుంటుంది.'' అంది సరళ.

చాల్లే వూరుకోండి. బయటకు వచ్చినా మీవస వాగుడు పోనిచ్చారు కాదు'' అంది కమల. అసలు సంగతేమీ బోధపడలేదు గిరిధర్‌కు నిజ నిజాలు తెలుసుకోవాలన్న వుద్దేశ్యంతో. ''అయితే మీకాచిత్రం నచ్చలేదా?'' అన్నాడు.

నచ్చకేం—మహా చక్కగా నచ్చింది. అందుకేగా ఇంత గొడవ మాహాస్టల్‌లో అందరూ మీరు మాకమలను చూసే ఆచిత్రాన్ని వ్రాశారు అని గొడవ చేయటం మొదలెట్టారు. మేము కాదంటే వినేవారెవరు. పోనీవీరిబాధ తప్పుతుంది కదా అని మేము బజారుకు వెళ్లాం. ఒక ఫ్యాన్సీ షాప్‌లో టాయిలెట్ సామానులు కొనుక్కుం టుంటే ఒక—యువకరత్నంమాభాషలో కొంటె వెధవలేండి—మీ చిత్రంవున్న పుస్తకాన్ని తన హృదయానికి హత్తుకునిచూచెదవేలనో చెలియ' అంటూ మా కమలను చూపులతోనే త్రాగి వేశాడు దానితో మా కమలకు మీపై కోపం వచ్చి ఎవరా చిత్రకారుడు. నాచిత్రాన్ని నా ఇష్టం లేకుండా ఎలా చిత్రించాడు అతనినే అడిగి తెలుసుకుంటూ నా కేమీ భయం లేదు. పద అంటూ బయలుదేరి అష్టకష్టాలు పడి ఇక్కడికి చేరాము. పుణ్యాత్ముడు ఆ పత్రికాధి పతి మీ అడ్రెసు వ్రాసి యిచ్చాడు. అందువల్ల కాస్త తిరుగుడు తప్పింది. ఇంక ఆ పైన జరిగిందంతా మీకు తెలుసు. దీనినిబట్టి అయినా మీచిత్రం ఎంత బాగుందో ఎందరి హృదయా లను చూరగొన్నదో తెలిసిందా,' అంది జలజ.

గిరిధర్ అంతా విని చివరకు పకపకా నవ్వి ''ఎవరో ఏమేమో అనుకుని మిమ్మల్ని గేలిచేస్తే దానికి నేనెలాబాధ్యుడను? బాగుంది మీవరస అయితే మీరంతా నాపై దవుర్జన్యం చేయాలనే వచ్చారన్నమాట. బాగుందిబాగుంది'' అన్నాడు.

''ఎవరో ఏమేమో వూరికే అనరు. మీ చిత్రంలో నాపోలికలు లేవని మనస్ఫూర్తిగా చెప్పగలరా?'

''మీరూపం అందులో వున్నది. కాని దానిని వేసేముందు మిమ్మలను చూడలేదని ఇదివరకే మనవి చేసుకున్నాను. నిజం చెప్పాలంటే ఈ నాటివరకు మిమ్ములను చూడలేదు. అది నావూహా సుందరి దివ్యస్వరూపం. ఆరూపంలో మీపోలికలు వున్నందుకు నన్నేమి చేయమంటారు. మీరు అన వసరంగా వుద్రేకపడవద్దు. ఒకవేళ ఆ చిత్రవ కేవలం మీ ప్రతిరూపమే అయినా. లేక మిమ్మల్ని చూసే దానిని వేసినా మీరు ఏమి చేయగలరు సౌందర్యం ఒకరిసొత్తు కాదు. కాని మీరు అంత శ్రమపడి వచ్చినప్పుడు నిరుత్సాహ పరచటం న్యాయంకాదు. మీరేమి చేయాలని వచ్చారో అది చేసివెళ్ళండి'' అన్నాడు గిరిధర్.

అతనిమాటలు ఎంత సరళంగా వున్నా గొంతు లోని కరుకుదనం ఆమెను కలవరపరచింది. నిజమేతను ఏమీ చేయాలనివచ్చినట్లు? ఆమెకు ఏమీ తోచలేదు. సిగ్గుతోకుంచించుకు పోయింది.

''చేసేందుకేముందండి—నిజా నిజాలు — తెలుసుకోవాలని వచ్చాం. తెలుసుకున్నాం—ఇంక వెళ్ళిపోతాం—పదండే', అంది సరళ కుర్చీలో నుండి లేస్తూ. ''మనం ఎప్పుడూ సిద్ధమే' అంటూ జలజ లేచి వాకిలి దగ్గరకు వెళ్ళింది సరళతో కలిసి.

''క్షమించండి— మీకు అనవసరంగా శ్రమ కల్గించాను—ఈవిధంగానన్నా మీదర్శనం అయింది'' అని అనుకోకుండా తననోటివెంట వచ్చిన చివరిమాటలకు తనకు తానే నొచ్చు కుంటూ తలవంచుకున్నారున్నది. ''ఏమె కమలా! ఇక్కడే వుంటావా?'' అంది జలజ గడపమీదనుంచి. అతివృష్టి,అనావృష్టి. ఏదయినా కష్టమే పీళ్ళతో—ఎందుకా తొందర అనుకొన్నది కమల. వెళ్ళిపోవాలంటే కమల మనసు ఎందుకో బాధపడుతున్నది.

''త్వరపడకండి ఒక్క అయిదు నిమిషాలు వుంటే కాఫీ చేయిస్తాను'' అన్నాడు గిరిధర్.

''అశ్రమ మీకువద్దు చాలా థ్యాంక్సు వస్తాం తొందరపడి ఏవేమో అనేశాం—మరేమీ అనుకోకండి'' అంటూ కమల లేచింది,'.

కాఫీ త్రాగవమంటే జలజకు ప్రాణం లేచి వచ్చింది. కాని కమలమాటలు విని నిరుత్సా పడి నీరసంగా అడుగులువేస్తూ గడప దాటింది. కమలవాళ్ళతో కలిసివెళ్లి పోయింది.

లోకం చిత్రమైంది. కాకపోతే తాను వూహించి చిత్రించిన దివ్యశోభా సమన్విత మైన ఒక సౌందర్యరాసికి ఆవిధాత ఒక ప్రతిచిత్రాన్ని సజీవంగా సృష్టించి తనవద్దకే పంపటమేమిటి అనుకుంటూ లేచి పడక కుర్చీలో పడుకున్నాడు. అతని హృదయంలో ఇదివరకు వూహాసుందరి ఏలిన రాజ్యానికి యీ నాడు సజీవసుందరి కమల మహారాణిగా నిలచి పోయింది. ఏమిటి ఈ విచిత్ర సంఘటన లోని మర్మం. ఏనాటికయినా నీ వూహాసుందరి నీకు దక్కుతుందని తెలియపరచటమా లేకఏదో మెరుపులా మెరిపించి మురిపించి మటుమాయం చేయటానికా? ఆమెపేరు కమల. నేటివరకూ తనచేతికి అందక వూహలలోనే ఓలలాడిన సుందర సుకుమార పుష్పరాజంపేరు కమల. ఆ సౌందర్య దేవత పునర్దర్శనంఎప్పుడో?ఈ మహాపట్టణంలో ఏమహాసౌధాన్ని తన సుందర మందిరంగా వెలిగించి తరింప జేస్తున్నదో? అన్నట్లు ఆమె ఒక హాస్టలులో వుందట. అయినా ఏ హాస్టలని తిరగను? ఎవరిని అడగమని నాటకాన్ని ఇంత వరకూ రక్తిగట్టేలా సర్వాంగ సుందరంగా నడిపిన ఆ జగన్నాటక సూత్రధారి ఈ పైన ఎలానడుప మన్నాడో? ఏదో కష్టాలలోవుండి అనుకొంటారే గానీ భగవంతుడు వినరికీ ఎప్పుడూ అన్యాయం చేయడు అనుకొంటూ తృప్తిగా కళ్ళు మూశాడు గిరిధర్. అతని హృదయమంతా తనచిత్రాలకు ఆదర్శప్రాయమై తనకు ఆరాధ్య దేవతగా, అలరారిన కమల దివ్య సౌందర్యలహరితో నిండి పోయింది.

కమల హాస్టల్ చేరి తన గదిని తలు పుదిలోపల గడియ వేసుకుని పడుకున్నది. జలజ ఎంత పిలచినా తలుపులు పగిలేలా కొట్టినా కమల తలుపులు తీయలేదు. ఆరాత్రి ఆమె ఏమీ తినలేదు. ఆమె హృదయం దేనికొరకో తహతహలాడిపోతున్నది. ఎంత ఆలోచించినా ఆమెకు కావలసిందేదో తెలియలేదు. ఆమెకళ్ళ ముందు గిరిధర్ కనిపించ సాగాడు. అతని బలిష్టమైన అంగసౌష్టవం—అంతకుమించిన ఆకర్ష ణీయమై నవ్వుతూన్న అతని వదనమూ ఆమెను నిద్ర పోనీయలేదు.

వారంరోజులు గడిచాయి. పత్రికలో ''కోప మదేలనో చెలియ'' అని ఒక చక్కని చిత్రం ప్రచురించబడింది. అందులో కోపముతో ఎర్ర బడిన కమల ముఖబింబాన్ని చిత్రించాడు చిత్ర కారుడు గిరిధర్. ఆ చిత్రం ఎంతో ఆకర్ష ణీయంగా వుంది. దానిని చూసి మరల హాస్టల్‌లో

గుస గుసలు మొదలుపెట్టారు. ఒక్క అమ్మాయి కమల వద్దకు వచ్చి "ఏమే కమలా! అప్పటిది అతని వూహాచిత్రం — మరి ఇప్పటిదో? అంది. కమల మాట్లాడలేదు. అంతలోనే వేరొక సుంద రాంగి ఆ చిత్రాన్ని చూసి "ఇప్పటిది అతని హృదయ సుందరిలే, పద" అంటూ ఇద్దరూ ఒకరి చేయి ఒకరు పట్టుకొని నవ్వుకొంటూ వెళ్ళిపోయారు. హాస్టల్లో ఎక్కడ చూసినా ఇదే గొడవ. కొందరు ధైర్యంగా ముఖానే అంటే మరి కొందరు చాటు చాటున మెటికలు విరచు కున్నారు. తనకు ఏదో నగ్నసత్యం తెలిసినట్లూ, కమల ఏదో చేయరాని పని చేసినట్లూ, అందరూ కమలను వెలివేసినట్లు ప్రవర్తించసాగారు.

సరళ రెండురోజుల నుండి జ్వరంతో బాధ పడుతున్నది. సరళ దగ్గరకి వెళ్ళి జరిగిందంతా చెప్పి కళ్ళనీళ్ళు పెట్టుకొన్నది. నీవు సిగ్గుపడాల్సిన పనేమీ లేదు. నీవు ఎవ్వరికీ భయపడనవసరంలేదు. నిజంగా నీవు సిగ్గుపడాల్సింది ఈ నాడు కాదు. నీవు ఒక నాడు గిరిధర్‌పై దండెత్తావు. ఆనాడు అతనిని నొప్పించాం. దానికి బాధపడాలి. కాని ఒకటి ఆలోచించు. అతడు ఒక గొప్ప చిత్రకారుడు. అతని కుంచెకు ఈ లోకాన్ని మురిపించే శక్తి వున్నది. అతని గొప్ప సౌందర్య సృష్టికి నీవు నిజంగా దోహదకారివైతే నీ జన్మ తరిస్తుంది. వీరిలో ఎందరికి అంతటి ప్రతిభ వుంది. చేతగాక వాళ్ళు ఎన్నో అంటారు. అవన్నీ మనం పట్టించు కుంటే బ్రతకలేం. నిజంగా నీవు అదృష్టవంతు రాలివి. ఒక గొప్ప చిత్రకారుని వూహా సుందరిగా పుట్టావు. అంతకంటే కావలసింది ఏమిటి?" అంది సరళ కమలకు ధైర్యం చేకూరుస్తూ.

"అయితే ఎలా పిళ్ళ గొడవనుండి తప్పుకు పోవాలి"

"ఏనుగులు పోతూవుంటే కుక్కలు ఎన్నో మొరుగుతాయ్."

"అంతేనంటావా?" ఇద్దరూ నవ్వుకొన్నారు. సరళ మాటలతో కమల హృదయం తేలిక పడింది.

మొదట్లో కమల రెండు మూడుసార్లు సరళతో పాటు గిరిధర్ వద్దకు వచ్చింది. ఆ తరు వాత ఎప్పుడు వీలు దొరికినా కమల గిరిధర్‌వద్దకు వస్తూ వుండేది. కమల సౌందర్యాన్ని అనేక కోణాలనుండి చిత్రించి గిరిధర్ పేరు పొందు తున్నాడు. కాలం గడిచినకొలదీ గిరిధర్‌కు కమల సన్నిహితురాలు కాజొచ్చింది. కమల సన్నిహితు రాలైన కొలదీ రాణి గిరిధర్ నుంచి దూర దూరంగా పోతూవున్నది.

కాలగర్భంలో రెండు సంవత్సరాలు కలసి పోయాయి. గిరిధర్ కమలను వివాహమాడాడు.

లోకంలో ఎంత మంచి కార్యం జరిగినా దానిని అందరూ హర్షించలేరు కమల వివాహం ఉషారాణి జీవితానికి ఒక గొడ్డలి పెట్టు అయింది. గిరిధర్‌కమలనువివాహమాడిన క్రొత్తలో రాణి మనసు పరిపరివిధములపోతూ వుండేది. ఆమె మూగ హృదయ వేదనను అతడు అర్థం చేసుకోలేదు. ఆ దృష్టిలో గిరిధర్ ఒక అసమాన్య చిత్ర కారుడే కాని, స్త్రీ హృదయం అర్థం చేసుకోలేని మూర్ఖుడు. ఒక్కొకపుడు తానే అతనిని సరిగా అర్థం చేసుకోలేదేమో ననిపించేది. ఏది ఎలా అయినా తను అతని హృదయాన్ని ఆరాధించే ఆరాధికురాలు. కమల అతని హృదయ పీఠాన్ని అధిష్టించిన ఆరాధ్యదేవత. తనకూ ఆమెకూ ఎంతో భేద?

తెలిసో తెలియకో ముందుగా రాణి తన హృదయాన్ని గిరిధర్‌కు అర్పించింది. తను చూస్తూ వుండగానే కమల అతని హృదయాన్ని కాజేసింది. దానితో తన జీవితం మోడుపడి పోయింది. ఇంక తన జీవితం చిగురించదేమో? తన జీవితం నిరర్థక మయింది. అటు ప్రేమిం చిన గిరిధర్ తనకు దక్కడు. ఇటు వేరొకరిని పెండ్లి చేసికొని తండ్రి కోర్కెను తీర్చలేదు.

తండ్రి రాణి బాధ చూడలేక "రాణి — నీవు పెండ్లిచేసికొని యీ వృద్ధాప్యంలో సంతోష పెట్టు తల్లీ! అయిపోయిన దానికి ఆలోచించి లాభం లేదు" అనేవాడు.

"నాన్నా! నాకు ఇదివరకే వివాహం అయింది. స్త్రీ జీవితంలో తన హృదయాన్ని ఒక్కసారి ఒకరికే అర్పించగలుగుతుంది. అవసరంకొద్దీ మనసులు మార్చుకోలేదు. ఆ సంగతి నీకు తెలియనిదేమీ లేదు' అనేది. అంతటితో తండ్రి వూరుకొనేవాడు. ఆమె దారిని ఆమె వెళ్లి తన పని చూసుకొనేది.

గిరిధర్ వైవాహిక జీవితంలో రెండు వసం తాలు దాటిపోయాయి. కమల గర్భవతి అయింది.

గిరిధర్ వివాహం అయిన మూడు నెలలోపలే రాణి తండ్రి ఈ లోకాన్ని విడచిపెట్టాడు. తండ్రి పరలోక యాత్ర రాణిని పూర్తిగా దుఃఖ సాగరంలో ముంచివేసింది. తనకు కావలసి నంత సిరిసంపదలున్నాయ్. చుట్ట పక్కాలకు చుట్టపక్కాలకు కరువులేదు. ఎందరున్నా ఆమె హృదయంలోని లోటు తీర్చలేదు. దుఃఖంలో ఆమె హృదయం ఒడ్డునపడ్డ చేపలా తన్ను కున్నది. తనకు శాంతి అంటూ ఏదైనా లభిస్తే అది గిరిధర్ సాన్నిధ్యంలోనే లభించాలి, లేదా పరలోకంలోనే తనకు తావులేదు.

వివాహ మయిన తరువాత గిరిధర్ రాణిని కొంతవరకు నిర్లక్ష్యంగానె చూస్తూ వచ్చాడు. ఈ నాడు తనకు తానై గిరిధర్‌వద్దకు వెళ్లటము తనకు తానె చౌక చేసుకొనటం అవుతుంది. అయినా వేరే మార్గం కనిపించక రాణి గిరిధర్ వద్దకు వెళ్లింది. అతనివద్ద తనకు కావలసిన ఆదరణ లభించలేదు.

వికలమ్మైన మనసుతో రాణి తిరిగి ఇంటికి వచ్చింది. ఆనాటినుండి ఆమెకు పురుష జాతిపై ద్వేషం జనించింది. ఆమె దృష్టిలో పురుషులకు హృదయాలు లేవు స్వార్థం ఎక్కువ. త్యాగం మచ్చుకయినా కనిపించదు. లోకం వారిని ఏమన్నా తేలికగా దులుపుకు పోగలరు. అటువంటి నీచ పాషాణ హృదయాన్ని ఆశ్ర యించటముకన్న మరణమే మేలు.

వివాహానంతరం కూడా గిరిధర్ వేరే ఇల్లు చూసుకోలేదు. అతడు రాణి ఇంట్లోనే వుంటు న్నాడు. సుదర్శన్ రెండు ఇళ్లు కట్టించాడు. ఇప్పుడు గిరిధర్ ఒక ఇంట్లో సుస్థిరంగా వుంటూ వున్నాడు. అతనికి ఆ ఇల్లు విడవవలసిన అవసరం కలుగలేదు. బహుశా దానికి ఎదుటివారి వత్తిడి లేకపోవటమే కారణం కావచ్చు.

రాణి ఒకసారి గిరిధర్‌ను వేరే ఇల్లు చూసుకో మని చెప్పాలి అనుకొన్నది. కాని ఆమె అలా చేయ లేకపోయింది. గిరిధర్ వివాహానంతరం కూడా సుదర్శన్ రాణిని పిలచి "అమ్మా మనకు కావలసి నంత ఆస్తి వుంది. దానిని అనుభవించే హక్కు నీకు వున్నది. కాని ఏనాటికయినా గిరిధర్ తనంత తాను వదలి వెళ్ళితే తప్ప నీవాఇంటి విషయం పట్టించుకోకు" అని చెప్పాడు. తనకే కాదు తన తండ్రికి కూడా గిరిధర్ అంటే అంత ప్రీతి.

రానురాను రాణికి జీవితంపై నిర్లక్ష్యం ఏర్పడ్డది. మగవారంటే ద్వేషం, అసహ్యం. ఎవరు ఏమి చెప్పినా వినదు. పుస్తకాలు చదువు కొంటూ కాలం గడుపుతూ వుంటుంది. విధిగా సాయంకాలం కారుపై కృష్ణానది ఒడ్డుకువెళ్ళి తిరిగివస్తూ వుంటుంది. ఆమె దైనందిన చర్యలలో అట్టే మార్పులు జరిగేవి కావు.


సరిగా మూడు మాసాలనాడు హాస్పిటల్‌లో కమల తను గిరిధర్‌తో కన్న సుందర స్వప్నాలకు ప్రతిఫలంగా ఒక ఆడపిల్లను కని, గిరిధర్‌ను అంధకార బంధురంలోకి త్రోసివేస్తూ, శాశ్వ తంగా కనులు మూసింది.

కమల హాస్పిటల్‌లో కనులు మూసిందని రాణికి వంటచేసే సుందరమ్మ చెప్పింది. సుంద రమ్మ ఆశించినట్లు రాణిలో సంతోషం కనిపించ లేదు సరికదా ఆమె ముఖాన విచార రేఖలుకూడా పొడచూపలేదు. ఆమె దినచర్య యథాప్రకారంగా జరిగిపోతూ వున్నది.

కమల మరణవార్త విని గిరిధర్ నిశ్చేష్టుడై పడిపోయాడు. అప్పుడప్పుడూ కాస్త స్పృహ కల్గినా అతను మాట్లాడలేదు. ఎంత ప్రయ త్నించినా అతనికి మాటలె రావటము లేదు.

కమల చనిపోయి మూడు నాళ్లయినా గిరిధర్ నోరెత్తి ఒక్క మాటయినా మాట్లాడలేదు. అతని మౌనవ్రతం అందరినీ కలవరపరిచింది. అతనిలో ఆకలిదప్పులు నశించాయి. ఈసంగతి ఆనోటాఆనోటా సుందరమ్మ వరకూ చేరింది. సుందరమ్మ వెంటనే వెళ్లి వున్నవీ లేనివీ కలిపి రాణికి చెప్పింది.

మహాభారత రణరంగ మధ్యభూమిలో అర్జు నుని అంబు పాతాళగంగ పైకితెచ్చినట్లు, సుంద రమ్మ తెచ్చిన సమాచారం రాణి హృదయంలో గాఢంగా నాటుకొని బాధించి ఆమె కనులనుండి నీలయేర్లు కట్టించింది. అసూయాద్వేషాలతో




మద్రాసు కార్పొరేషన్ భవనం

కిరణమ్మ ఇచ్చిన ఆవేశం [illegible] నిండి. ఆ మాటలు ఎన్నాళ్ళైనా కలకాలం కూడా నిలిచిపోతుంది. ఆ రాత్రి అంతా ఆమె అడుగులు తడబడుతూ చెప్పలేని వేదనతో బయటకు వెళుతూన్న రాణిని చూసి సుందరమ్మ విస్తుపోయింది.

రాణి వచ్చేసరికి గిరిధర్ కాశ్మీర్ శాలువా కప్పుకొని పడుకొని ఉన్నాడు. అయినవాళ్ళు అతనికి 'నా' అన్నవారెవరూ లేరు. అతని దీనావస్థ చూసి ఆమె కన్నులు నీటితో నిండిపోయాయి. ఆమె కళ్ళు తుడుచుకొని ప్రక్కకు చూసింది. ఒక టేబుల్ మీద ఇంజక్షన్ బాటిల్సూ, మందు సీసాలూ పెట్టివున్నాయి. అవి చూసి ఆమె ఒక్క బరువైన నిట్టూర్పు వదిలి అతని మంచం దగ్గరకు వెళ్ళింది.

రాణి గిరిధర్ శరీరాన్ని తాకి చూసింది. అతని ఒళ్ళు జ్వరంతో వేగిపోతూ ఉంది. స్పృహ లేదు. అతనిని ఆస్పత్రిలో ఒంటరిగా వదిలి వెళ్ళిపోయారని ఆమెకు ఎవరిపైనా ద్వేషం లేదు. కాని తాను గిరిధర్‌ను ఇటువంటి స్థితిలో చూడాల్సివచ్చిందే అన్న దిగులుతో కృంగిపోయింది. అన్నీ బాగుంటే అందరూ తనవారే. **కాని కష్టకాలంలో ఆదుకునేవారు ఒక్కరూ కని**పించరు. తన కృతజ్ఞత మూర్తీభవించి ప్రవర్తించి ఇంత ఆలస్యంగా వచ్చినందుకు ఎంతో విచారిస్తూ ఉన్నది. ఆమె కంట్లోనుండి రెండు నీటిబిందువులు జలజలా అతని గుండెపై రాలినయ్.

ఆమె అతనికి సేవచేస్తూ కూర్చున్నది. అరగంట గడిచింది. డాక్టర్ సుందరమ్మ పిలుపుతో హాజరయ్యాడు. అతడు ఒక ఇంజక్షన్ ఇచ్చి 'ఇంకో గంటలో తెలివివస్తుంది. వేడివేడి కాఫీమాత్రం త్రాగించండి. తరువాత నేను వచ్చి చూస్తాను' అని చెప్పి వెళ్ళిపోయాడు.

గంట అయిపోయింది. గిరిధర్‌కు స్పృహ రాలేదు. సుందరమ్మ కాఫీ 'పెట్టు'కొచ్చింది. డాక్టర్ క్రొత్త మందులు తెచ్చాడు. అంతా ఆతృతగా కూర్చుని వున్నారు. 'డాక్టరుగారూ! ఫీజు ఎంతయినా ఇచ్చుకొంటాను. కాస్త మంచి మందులు వాడి వారిని త్వరలో ఆరోగ్యవంతులుగా చేయండి'' అంది రాణి ప్రాధేయపూర్వకంగా.

''ఫరవాలేదమ్మా'' అంటూ వుండగానే గిరిధర్ కదిలాడు. వారి మాటలు ఆగిపోయాయి. రాణి స్పూన్ తీసుకొని 'కొద్దిగా' కాఫీ గిరిధర్ నోటిలో పోసింది. గిరిధర్ కళ్ళు మూసుకునే కొద్దికొద్దిగా అరకప్పు కాఫీ త్రాగాడు. రాణి **అతని ప్రక్కనే కూర్చుని కాఫీ పట్టింది.**

తరువాత అయిదు నిమిషాలకు గిరిధర్‌కు స్పృహ పూర్తిగా వచ్చింది. మెల్లగా కళ్ళు **తెరచాడు.** క్షణం అంతా మసకమసకగా కనిపించింది. చూస్తూ వుండగానే అతడు లేచికూర్చుని రాణి రెండు భుజాలూ గట్టిగా పట్టుకొని ''అంధకారంలో నా స్వప్నసుందరి. యదార్థజీవితంలో నా ఏకైక సుందరి, చిత్ర జగత్తుకొక విచిత్ర సుందరి, నన్నూ నా కుంచెనూ వింతపొంతల చిందులు త్రొక్కించి ఎన్నెన్నో అద్భుత చిత్రాలను చిత్రించిన అపూర్వ సుందరి అయిన నీవు నన్ను ఆలించి పాలించి ఇంతవరకూ మురిపించి మరిపించి మాయమవుదామనుకున్నావా? అసంభవం—ఏనాటికీ నిన్ను వదలను—కలలో నీవు దూరంగా పోక—నిన్ను విడిచి వుండలేను'' అంటూ ఆవేశంతో అరుస్తూ అలసిపోయి ఒట్టు తప్పి పడిపోయాడు.


అంతా చూస్తూ ఏమిటి యిలా పిచ్చిధోరణి అన్నట్లు డాక్టరు వంక చూసింది రాణి సజల నేత్రాలతో.

''ఫరవాలేదు. వారికి తిరిగి మాటలువచ్చాయ్. ఇంక భయంలేదు. గంటకొకటి ఇస్తూ ఉండడం'' అని డాక్టర్ వెళ్ళిపోయాడు.

[మిగతా వచ్చేసంచికలో]

# ధన్యజీవి

ఆర్. కె. జయలక్ష్మి



(గతసంచిక తరువాయి)

రాణి పరిచర్యలతో గిరిధర్ వారంరోజులలో ఆరోగ్యవంతుడైనాడు. అతనిలో చంచలత్వం లేదు. వున్మాదస్థితి అసలు కనుపించదు. ఎప్పుడూ ఏకాంతవాసం కావాలంటాడు ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడడు.

నిద్రాహారాలుమాని గతాన్ని మరచి, రాణి అతనికి సేవలుచేసి, కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చింది. మూడు సంవత్సరాలుగా ఎంతో బరువుతో తోచిన ఆమె జీవితం ఈనాడు ఎంతో తేలిక పడ్డది. ఆమె హృదయాన్నావహించిన కారుచీకట్లు కరిగిపోయి, కాంతిపుంజాలు కనుపించసాగాయి. అతని సేవలోనే ఆమె స్వర్గసుఖాలనందుకున్నది.

ఒకరోజు సాయంకాలం రాణి కారు తీసుకొచ్చింది. గిరిధర్‌కూడా కారులో కూర్చున్నాడు. కారు నగరాన్నిదాటి, కృష్ణగట్టున సీతానగరం కొండప్రక్క ఆగింది. గిరిధర్ కారుదిగి, కొండరాతిపై కూర్చున్నాడు. కొన్త దూరంగా రాణి కూర్చున్నది. ఎదురుగా గంభీరంగా, నిండుగా ప్రవహిస్తూంది కృష్ణానది.

సూర్యాస్తమయం అయింది. క్రమక్రమంగా చీకటి లోకాన్ని తనలో యిముడ్చుకుంటున్నది. దూరంగా అప్పుడప్పుడూ వచ్చే, పోయే రైలు ఇంజనులకూతలు మాత్రం అచ్చటి ప్రశాంతతను భంగపరుస్తున్నాయి. దూరంగా బ్రిడ్జిపై దీపకట్లతో పోరుతున్నాయి.

"పొద్దుపోయింది, యింటికి వెడదాం" అంది రాణి. అతడు మెల్లగా లేచివచ్చి, కారులో కూర్చున్నాడు. ఆమె కారు స్టార్టుచేసింది.

ఆ మరునాడు కాబోలు, లతడు అడిగాడు, తన్నొకసారి పాపాయి దగ్గరకు తీసుకువెళ్ళమని. ఆమె తీసుకువెళ్ళింది. అతడు పాపాయిని చూచాడు. కానీ ఆమె అనుకున్నంత కలవర పడలేదు తిరిగివస్తూ, "అంతా వాళ్ల అమ్మపోలికే కదూ?' అన్నాడు.

"అవును" అని సమాధానం చెప్పింది రాణి.

గిరిధర్ రాణితో కలిసి ప్రతిరోజు సాయంకాలం కృష్ణానది గట్టుకు షికారుకు వెడుతూ వుండేవాడు. రెండుమూడురోజులు అతడు ఆమెతో అంత చనువుగా మాట్లాడలేకపోయినా, ఆ తరువాతఅమెతోమాట్లాడకుండావుండలేకపోయాడు.

ఒకనాటి సాయంకాలం వారు కారుదిగి నదివద్దున 'వదలి' పడవఎక్కి నదిలోకి వెళ్లారు. ఇద్దరూ పడవ పైభాగాన దూరదూరంగా కూర్చున్నారు పల్లెవాళ్లు పడవ నడుపుతున్నారు. పడవ నదిలోకి చాలాదూరం వెళ్లింది. వున్నట్లుండి "యీ పడవతో సహా మునిగిపోతే ఏమవుతాం" అని అడిగాడు గిరిధర్.

'ఏమ్పేమీ అవం. కమల దగ్గరకు వెడతాము త్వరగా" అంది రాణి.

గతాన్ని గురించి, ఆలోచించి, ఆలోచించి అలసిపోయిన అతడుమరలా గతాన్ని త్రవ్వ యిష్టం లేక, "కమలవద్దకు మనం వెళ్లటం సరేకానీ, నీవుమాత్రం నా దగ్గరకు రావుకదూ?" అన్నాడు,

"ఏమో! ప్రపంచంలో అసంభవమయినది ఏమీ కనుపించటం లేదు."

'ఒకవేళ అది సంభవమే అయినా, ఆశించటంలో తప్పులేదు కదూ?"

" ఆ సంగతి మీకే తెలియాలి."

"నీటి ప్రవాహంలో సుడిగుండాలు అనేకం వుంటాయి అయినా, పడవమాత్రం స్థిమితంగా సవ్యంగా నడుస్తూ వుంటూంది. దానికి కారణం ఏమిటంటావ్?"

చుక్కాని సవ్యంగా పడితే, పడవ అపసవ్యంగ ఎలా నడుస్తూంది? చేసేవి సత్కార్యాలు అయితే వచ్చేవి దుష్ఫలితాలు కావు." అంది రాణి, చతుర్దశి చంద్రకాంతిలో తళతళ మెరుస్తున్న నీటి ప్రవాహాన్ని చూస్తూ.

"మన జీవితాలు కూడా యించుమించుఅంతే కదూ? ఒకరి జీవితం సవ్యంగా నడవాలంటే ఇంకొకరు చుక్కానివద్ద కాసుకు కూర్చోవాలి కదూ?"

"ఆసంగతి అందరూ తెలుసుకున్నా, తెలుసుకోకపోయినా, ప్రతివారి జీవితాన్ని నడిపించనూ ఎప్పుడూ ఎవరో ఒకరు చుక్కాని కాస్తూనేవుంటారు. కొందరి జీవితంలో చుక్కానివారు బాహాటంగా కనుపిస్తూ వుంటారు. మరి కొందరి జీవితాలలో వారు మరుగుపడి పోతారు. అది సహజం' అంటూ, జిప్‌బ్యాగు తెరచి, మఫ్లరు, షర్టరు బయటకు తీసి, 'ఈ షర్టరు తొడుగుకొని మఫ్లర్ తలకు చుట్టుకొండి. నిన్నా యిలాగే చాల చలితిరిగేదాకా కొండమీద కూర్చున్నారు. మీ ఒళ్లు ఆసలే మంచిది కాదు." అంటూ, అవి అతనికి అందించింది.

అతను షర్టరు తొడుగుకొని, మఫ్లరు తలకు చుట్టుకుంటున్నాడు. పడవవాడు వచ్చి, 'అమ్మా! వాలునుచాలాదూరంవచ్చేశాంపడవఎదురుఎక్కడం కష్టం.చాలాసేపు పట్టవచ్చు అని నిల్చున్నాడు ఆమె ఆజ్ఞకై ఎదురు చూస్తూ.

అయితే, పడవను వెంటనే వెనక్కు తిప్పు" అంటూ, వ్యానిటీబ్యాగు తెరచి, [illegible]



కష్టసుఖాలు ... ఏ. శ్రీశైలం

నోటు తీసి అతని కిచ్చి ,'ఎంత త్వరగా పడవ నడుపగలిగితే అంత త్వరగా నడపండి. చలిగాలి తిరిగింది, '' అన్నది' పల్లెవాడు సరేనని వెళ్ళిపోయాడు.

రాణి ఆలోచిస్తూ దూరంగా వెన్నెలలో విశ్చలంగా కనుపిస్తున్న కొండలనూ, వాటి ప్రక్కనే రత్నాల సరములా మిలమిల మెరిసే ఎలక్ట్రిక్ లైట్ల వరుసనూ, చూస్తూ కూర్చున్నది. సరంగులు పడవను ప్రవాహానికి ఎదురు నడున ప్రయాశ పడుతున్నారు. పడవ నిండుచూలాలిలా మెల్లగా ప్రవాహంలో ఎదురు ఎక్కుతూంది.

"జ్వరం, చలీ వచ్చేసినట్లుంది, ఏమైనా కప్పుకోను తెచ్చావా'' అన్నాడు గిరిధర్.

"మఫ్లరు, షర్టరు మాత్రమే తెచ్చాను. రగ్గు అయినా తెచ్చాను కాదు, నాకు ముందే తెలుసు మీ దేహంఅంత మంచిది కాదు. ఈగాలిని మీరు. భరించలేరు. ఇంకెంత దూరం? దగ్గరకు వచ్చాం అదుగో, కనకదుర్గగుడి లైట్లు, అవీ బాగా కనిపిస్తున్నాయి' అని అంటూండగానే, గిరిధర్ పడవపై భాగాన తెరచాప స్తంభానికి తల ఆనించి పడుకున్నాడు. అదిచూసి, "అయ్యో తల క్రింద పెట్టుకండి'' అంటూ ఆమె లేచివెళ్ళి అతని దగ్గరకూర్చు అతని తలను తన తొడపై తీసుకున్నది. అతను తలరాణి తొడపై చేర్చి ఒత్తిగిలి పడుకున్నాడు "చలి ఎక్కువగా ఉందా'', అంటూ రాణి తన పమిట చెరగును అతనికి కప్పి, అతని భుజాన చెయ్యివేసి కూర్చున్నది. అప్పుడప్పుడూ రాణి అతని చేతులూ, చెక్కిళ్ళూ తాకి,

జ్వరం యేమైనా వచ్చిందేమోనని చూస్తున్నది. అతడు ఆమె ఒడిలో చిన్నబిడ్డలా ప్రశాంతంగా పడుకున్నాడు. పడవ ఇంకో పావుగంటలో గమ్యస్థానం చేరుతుందనగా అతడు లేచికూర్చున్నాడు. ఒంట్లో ఎలా వుంది అని ఆమె అడుగుదా మనుకొంటుండగానే అతడు "పాపాయిని రేపువుదయం హాస్పటల్‌నుండి మన ఇంటికి పంపుతారట'' అన్నాడు.

"తీసుకురండి'' అంది ముక్తసరిగా.

"తీసుకురావటం ఏంకష్టమైన పనికాదుకాని పెంపటం ఎలాగా అని''

"మంచి ఆయాకావాలని పేపరులో వేయించండి డబ్బిస్తే కావలసినంతమంది వున్నారు' అంది రాణి.

"నావుద్దేశ్యం అదికాదు''

"మరి''

అతనేమీ మాట్లాడలేదు. దగ్గరవుతూన్న సీతానగరం కొండకేసి చూస్తూ కూర్చున్నాడు. రెండునిమిషాలు నిశ్శబ్దంగా గడిచింది. మరల అతనే "నావుద్దేశ్యం'' అని వూరుకొన్నాడు.

"మీరుచెప్పందే మీవుద్దేశ్యం నాకెలా తెలుస్తుంది''

"అయితే "నేనొకటి చెపుతాను వింటావా?''

"వినటానికేమీ అభ్యంతరంలేదు''

"చూడు—నీవు ఇంతకాలంవివాహం ఎందుకు చేసుకోలేదో నాకు తెలుసు''

"ఆసంగతి ఇప్పుడెందుకు లెండి''

"నే చెప్పేది సాంతం విను. ఆపైన నీ ఇష్టం వచ్చింది చేయవచ్చు''

ఆమె మెదలకుండా వూరుకొన్నది.

"మొదట నిన్ను నేనుసరిగాఅర్థంచేసుకోలేదు. నేను కమలను వివాహమాడిన తరువాతకాని నిన్ను పూర్తిగా అర్థంచేసుకోలేదు. అప్పటికే చేయిదాటి పోయింది. ఆనాడు నేను నీకుచేయగల్గిందేమీ కనిపించలేదు. ఎప్పుడూ నిన్ను గురించి ఆలోచిస్తూ వుండేవాడిని. నీకు నాముఖంకూడా చూపలేక మనోవేదన అనుభవిస్తూ పిరికిగా తిరుగుతుండేవాడిని. తరువాత నీవు వివాహం చేసుకోనన్నావని విని చాలబాధ పడ్డాను. జీవితంలో నీకునేను తీరనిద్రోహం చేశానేమోనని ఎంతో చింతించాను'' అని చెప్పి ఆపి ఆమె ముఖంలోకి చూశాడు. ఆ వెన్నెలలో ఆమెకళ్ళనుండి కారుతూన్న నీటిధార తళతళా మెరుస్తూన్నది. రెండుక్షణాలుండి మరల చెప్పటం మొదలుపెట్టాడు.

"ఎవరి జీవితం ఎలా తెల్లారుతుందో ఎవరికీ తెలియదు. ఈనాటికి నేను ఏకాకినయాను. ఇంతకాలంగా నీవూ ఏకాకిగానే జీవించావు. నీజీవితంలో సుఖమన్నమాటే ఎరుగవు. నీవు నన్ను నమ్ముకున్నా ఇంతవరకూ నీకు ఏనాడు నేను న్యాయం చెకూర్చలేక పోయాను. అయిపోయిందేమో అయిపోయింది. గతాన్ని త్రవ్వుకొని లాభంలేదు. నీవు కాదు అనకుండావుంటే మనం వివాహం చేసుకొందాం.

ఆమె మాట్లాడలేదు. ఆలోచిస్తూ కూర్చున్నది.

"ఇంకోవిషయం కమల చనిపోయిన నాటి నుండి నేను కుంచె తాకలేదు. నాలో యీనాడు ఆ కళాసుందరి నశించింది. నాకుంచెను కదపను ముందు నాహృదయాన్ని రంజింపచేయాలి.

దానికి నీసౌందర్యం—నీవూతప్ప వేరొకరు అర్హులుకారు. లోకంలో ఇంకెవరివల్లా ఆపని జరగదు. నీవు సహకరిస్తేకాని మరల కళారాధన తీరాలి" అని వూరుకున్నాడు.

"పెండ్లి అంటే అంతతేలికయిన విషయం కాదు" అన్నది ఆమె మెల్లగా.

"అది మనవిషయంలో కాదను కొంటాను"

"నీలో స్థిమితం వుండి స్వార్థత్యాగం చేయలేకపోతే నీవన్నమాట నిజం"

"నేను నీకొరకు స్వార్థత్యాగం చేయలేననేనా నీవంట"

"అవును. నీవు నీకళారాధన కొరకు నన్ను వివాహమాడతా నంటావ్. అదే నిజమయితే నేనే నాటికినీ దరిచేరలేను. నేనంత దుర్బలురాలను కాదు. ఆవివాహ సంబంధమే నాకు వద్దు. ఇంతకాలం ఎలాగో ఒకలా జీవితయాత్ర సాగించాను. ఇంకముందు కూడా ఇలాగే సాగిపోనీ. చూస్తూ చూస్తూ సుఖానవున్న ప్రాణాన్ని దుఃఖమయంచేసికోలేను."

"అక్కడే పొరపడుతున్నావ్ రాణీ. ఏదోమాట వరసకు చెప్పానేకాని నేను వివాహమాడేది ఒక్కదానికేకాదుగా. నీకొరకు ఏమైనా త్యాగం చేయగలను. నామాటలు విశ్వసించు.

"అమ్మా పడవ వడ్డుకు వచ్చింది" అన్నాడు కళ్ళాసు.

ఇద్దరూ మౌనంగా సంచితీసుకొని పడవదిగి కారులో ఎక్కారు. కారుబ్రిడ్జిపై జరజరా జారిపోతాన్నది. కారునడుపుతూ రాణి ఆలోచిస్తూన్నది. గిరిధర్ తన లోకంలో తనువుండిపోయాడు. కారు కొండప్రక్కన ఆపి.

"గుడికి వెళదామా" అంది రాణి. సరేనని కారుదిగాడు గిరిధర్. ఇద్దరూ కనకదుర్గ గుడికి వెళ్ళి దేవీ దర్శనం చేసుకొని ఆలయమునుండి బయటకు వస్తూ" చూడండి ఈదేవి సాక్షిగా మీరు నాకొరకు త్యాగం చేయగలరా ?" అంది రాణి. "నిస్సందేహంగా" అన్నాడు గిరిధర్.

రాణి, గిరిధర్ ఇంటికి వచ్చేప్పటికి చాల ప్రొద్దుపోయింది. సుందరమ్మ క్యారియర్‌తెచ్చి సిద్ధంగా వుంచింది. రాణి క్యారియర్ తీసి పళ్ళెములో అన్నం కూరలు పెట్టింది. గిరిధర్ ఆమెకు ఎదురుగా కూర్చుని రెండుముద్దలు నంజి" ఇంక ఆకలిలేదు. అదీగాకుండా యీరోజు వంట్లో బాగా లేదు" అంటూ చేయికడుక్కొన్నాడు. ఈమధ్య గిరిధర్ రాణివుండి తినిపిస్తేనే రెండు ముద్దలు తింటున్నాడు. లేకపోతే అసలు తినటమే లేదు. అది తెలిసి రాణి వేళపట్టుకు వచ్చి గిరిధర్ భోజనం అయేవరకూ కబుర్లుచెపుతూ కూర్చుని తరువాత తను ఇంటికి వెళ్లిపోతాన్నది. "ప్రొద్దుపోయింది—నేను ఇంటికి వెళతాను—మీరు గదిలోకివెళ్లి పడుకోండి పక్క దులిపి వేసి వచ్చాను" అంటూ బ్యాగ్ తీసుకొన్నది రాణి.

"ఇకనాలేను వెళ్లవచ్చునులే ఇంతకు నీకోర్కె చెప్పావుకాదు ?"

"నిజంగానే నేకోరినట్లు చేస్తారుకదూ?"

"తప్పక"

"అయితే నన్నింతగా ప్రేమిస్తున్నారా?" అన్నది వ్యంగ్యంగా.

"అదేనా నీసందేహం"

"కాదు—మన వివాహం జరగాలంటే కమల బిడ్డ ఈఇంట్లో వుండకూడదు."

"అయితే ఏజంట వుండాలంటావ్?"

ఆసంగతి నన్నడుగవద్దు. ఆమాత్రం మీకు తెలియదనుకోను సౌఖ్యాలకు పాపాయి అడ్డువుండకూడదు అంటే కూడా ఏమిటో తెలియదా?"

స్త్రీసహజమైన కరుణ ఆమెలో నశించింది. ఆమెను ఏదో మహాపిశాచం ఆవహించివుంటుంది. లేకపోతే ఆమె మహామారిలా మహిషాసురమర్దనిలా, మహాకాళిలా, యిలాంటి కోరికలు కోరదు. అనుకొంటూ తనకోపాన్ని కప్పిపుచ్చుకొని శాంతంగా "అదేనానీకోర్కె బాగుంది" అన్నాడు. "అవును" నాఅంతటనేనుగా మిమ్మల్ని ఏనాడూ కోరలేదు. ఎప్పుడో ఒకనాడు మిమ్మల్ని అడగాలి అనుకొన్నాను. కాలవైపరీత్యం నాకాంతుకనులిమివేసింది. దానితో నేమౌనంగా ఇంతకాలం జీవిస్తున్నాను. ఈనాడు మీ ప్రోత్సాహం చేతనే నేనుకోరాను. నాకు ముందే తెలుసు మీ [illegible] మాటలలోనేకాని చేతలలో కావు. అయినా అడిగాను. అసలైన [illegible]."

"అతనేమీ మాట్లాడలేదు.

"నేనీమధ్య కొంతకాలంగా కాస్త స్థిమితంగా వుంటూ వున్నా కాని నీవులకాస్త పాడు చేసి నామనసు కల్మషపరిచావు స్వార్థత్యాగంనీలోలేదు అనినాకేనాడోతెలుసు." అంది.

"పసిపిల్ల మనకేమిఅడ్డు అనినా వుద్దేశ్యం"

"నీకు అడ్డుకాకపోవచ్చు—కానినామాటనే మాట్లాడేది".

"నీవులేందే నేను జీవించలేను—అటుపాపాయిని వదలాలంటే మనస్సు వప్పదు"

"అబద్ధం—నీకు నశింపులేదు. దుర్గసాక్షిగా నీవుయిచ్చినమాటతేలిగ్గా తప్పు కొంటున్నావ్"

"అయితే నామాట నిలబెట్టుకోను నన్నేం చేయమంటావ్"

"సంగనాచిలా నన్నడగకపోతే నీకుతెలియదూ?"

"నీవు చెప్పవచ్చుగా"

"ఇదివరకు మీరు చేసిన వన్నీ నన్నడిగే చేశారా? ఈనాడు నేచెప్పినట్లు చేయడానికి. ఆలోచించను భగవంతుడు మీకు చక్కనిబుద్ధిని ప్రసాదించాడు. ఈనాడుకాకపోయినా ఇంకా మూడు రోజులలో ఆలోచించి మీకు ఏది మంచిదో తెలిస్తే అదిచేయండి. ఒక్కటిమాత్రం మీరు మరిచిపోండి. అవ్వాకావాలి, బువ్వాకావాలి అంటే మట్టుకు కుదరదు." అంటూ రాణి లేచి వెళ్లి పోయింది.

ఆరాత్రి అంతా అతనికి ఆలోచనతో నిద్ర పట్టలేదు. అటుచూస్తే నుయ్యి ఇటుచూస్తే గొయ్యి—చూస్తూ చూస్తూ ఎటూ పోలేడు.

ఎంత ఆలోచించినా అతనికి మార్గం కనుపించలేదు. ఒక ప్రక్కతను కమలతోకన్న సుందర స్వప్నాలచిహ్నమైన పాపాయిని పారేయ కోలేడు; వేరొక ప్రక్క తన భావిజీవితానికి ధ్రువతారలా కనిపిస్తూన్నరాణిని విడచి బ్రతకలేడు.ఇప్పటికే రాణికి తను తీరని ద్రోహం చేశాడు.ఇంక ఆమెనుకష్టపెట్టటం భావ్యంకాదు.అదీకాక ఆమె లేనిదే అతని హృదయ కమలం వికసించదు. హృదయం వికసించనిదే కళ, కళకళలాడదు. అతని అంతు తెగని ఆలోచనతో భళ్ళున తెల్లవారింది.

ఉదయం ఎనిమిది గంటలకు హాస్పటల్‌నుండి నర్సు పాపాయిని ఇంటికితీసుకొచ్చింది.పాపాయికేమైనా వైద్య సహాయం అవసరం అయితే మాకు తెలుపండి. చక్కని బిడ్డ. అంటూ నర్సు పాపాయిని వడుకో బెట్టి [illegible] సంతోషంతో అందుకొని వెళ్లింది [illegible] తనపై ఒకభారాన్ని వేసి భగవంతుడు నిశ్చింతగా కూర్చున్నాడు. బాధ పడాల్సింది తను.

పాపాయి వుయ్యాలలో పడి నిద్ర పోతాన్నది. కమల ఆవుయ్యాలను ఆరు నెలలనాడే కొన్నది. ఆనాడు ఆవుయ్యాలను చూసుకొని తనకుపుట్టగ పోయే బిడ్డను గూర్చి కలలు కంటూ ఎంత ఆనందించింది. ఆఖరికి ఆమె ఆబిడ్డను కన్నారా చూచుకోను కూడా నోచుకోలేదు. ఆనాటిఆమె కోర్కెలూ, పుట్టబోయే బిడ్డను గూర్చి కన్న సుందర స్వప్నాలు తనూ మాత్రం మరిచిపోగలడా తున్నా నన్న తలంపుతో పొందిన సంతోషంతో తీవిగా కదలుతూన్న ఆమె నిండు విగ్రహం అతని కళ్లముందు మసకమసకగా కనిపించింది. అతనికళ్ళు చెమ్మగిల్లాయి.

కొంతసేపు అలాగే ఆలోచిస్తూ కూర్చున్నాడు. తరువాత మెల్లగాలేచివుయ్యాల వద్దకు వెళ్ళాడు.వుయ్యాల తొట్టిలో పాపాయివెల్లికిలా పడుకొని వున్నది. అప్పటికి పాపాయికి మెళకువతోనే వుంది.కాళ్ళూ చేతులూ కదుపుతూ చూడ ముచ్చటగా వున్నది. మిలమిలా మెరిసే పెద్ద కళ్ళూ, లక్కపిడతలా ఎర్రగావున్ననోరూ,నిండుగా వున్న పాలబుగ్గలూ లేతగులాబీ రంగుశరీర చ్ఛాయా, చూసి అంతా వాళ్ళమ్మ పోలికే వచ్చింది. తల్లి పోలిక ఎక్కడికి పోతుంది కనక అనుకొంట్లా తిరిగి వచ్చి కూర్చున్నాడు.

పది గంటలయింది. పాపాయి యేడ్పు మొదలు పెట్టింది.ఇంటిపైకప్పులేచేలా ఏడుస్తున్నది. ఇప్పటి వరకూ ప్రశాంతంగా వుయ్యాల తొట్టిలో పడుకున్నపాపాయేనా యీయేడ్చేది అనుకున్నాడు. లేచి వెళ్లితొట్టిలో ఓ ప్రక్కగా వున్నపాలసీసా తీసి పాపాయి నోటికి అందించాడు. ఎదిమిషాలు ప్రాలు త్రాగి మరల మొదలు పెట్టింది.మరల గిరిధర్ పాలసీక అందించాడు. పాపాయి పాలు త్రాగటంలేదు. ఏడుపుమానటంలేదు. గిరిధర్ కేమీ అర్థంకాలేదు. [illegible] కుంటే ఏడ్పు మానుతుందేమోనని కన్నా...

కాని తనకు పిల్లలంటే చిరాకు. పిల్లలు ఆడుకుంటుంటే దూరాన వుండి చూసి ఆనందించగలడు కాని పిల్లలు ఎత్తుకొని లాలించటం చేతకాదు. పాపాయి గుక్కపెట్టి ఏడుస్తున్నది. ఇంక విధిలేక పాపాయిని తీసికొని బుజాన వేసుకొన్నాడు. అటూ ఇటూ త్రిప్పుతూ వుంటే పాపాయి శాంతించింది.

పదకొండు గంటల ప్రాంతంలో సుందరమ్మ గిరిధరుకు భోజనంతెచ్చింది. అప్పటికింకా అతడు పాపాయిని ఎత్తుకునితిరుగుతున్నాడు. సుందరమ్మ రాగానే పాపాయిని సుందరమ్మకిస్తూ "పాడు పాపాయి గుడ్డలన్నీ పాడుచేసింది. నిద్రపుచ్చు సుందరమ్మా నే వెళ్లిగుడ్డలు మార్చుకువస్తాను" అని పాపాయిని సుందరమ్మకిచ్చి తను గదిలోకి వెళ్లిపోయాడు.

సుందరమ్మ పాలసీసాలో పాలుపోసి పాపాయికి పాలుపట్టి పడుకోబెట్టి నిద్రపుచ్చి వెళ్లిపోయింది.

గిరధర్ భోజనం దగ్గర కూర్చున్నాడు. తల్లిలేని పిల్లను పెంచడం ఆడదిక్కులేని తనికిచాల కష్టమైన పని. పిల్లలనుపెంచడం సుందరమ్మకు బాగా తెలుసు లాగున్నది. ఆమె అయిదు నిమిషాలలో పాపాయికి పాలు పట్టి నిద్రపుచ్చింది. పోనీ సుందరమ్మనే ఇక్కడఉండి పాపాయిని పెంచమంటే—వుంటుంది. కాని రాణి అంగీకరించక పోవచ్చును. మొండిపట్టులో రాణిదేమీ తక్కువ చేయికాదు. వుంటే నేను లేకపోతే పాపాయి కాని ఇద్దరూ కావాలంటె వీలు పడదు అనినిష్కర్షగా చెప్పివెళ్లిపోయింది. రాణి పాపాయిని పెంచను సుందరమ్మను పంపుతుందనుకోవటం కలలోని మాట.

తానుజీవించేది కళకోసం. తను ఏపని చేసినా దాని అభివృద్ధికొరకే. ఏ పరిస్థితులలోనయినా చిత్రంలేఖనం కుంటుపడకూడదు. అది ఎప్పుడూ పచ్చగా చిగుళ్లు వేస్తూ వుండాల్సిందే.

ఒంటి గంటయింది. పాపాయి నిద్రలేచిఏడవడం మొదలు పెట్టింది. పాలు త్రాగిస్తే పాలు త్రాగదు. ఎత్తుకున్నా వూరుకోదు. ఏమిచేయాలో తెలియలేదు. విసుగెత్తింది. ప్రపంచంలో పసిపిల్లలను సముదాయించి పెంచడం కన్న కష్టమయింది ఇంకేమీ లేదేమో? స్త్రీలు ఎందుకు ఈ సంతానం కొరకు తాపత్రయపడతారో అర్థం కాకుండా వుంది. ఎందరు స్త్రీలు సంతానం కొరకు చెట్లకూపుట్టలకు మ్రొక్కుతారు. ఏమి సుఖం అనుభవిద్దామని స్త్రీ సంతానం కొరకు తపిస్తుంది. నిజంగా ఓర్పు అంటె స్త్రీనే ముందు చెప్పాలి· పిల్లలు ఎంతమారాంచేస్తారో, తల్లులను ఎంతగా విసిగిస్తారో పిల్లలసముదాయించను ఎంతటి ఓర్పు అవసరమో గిరిధరుకు పాపాయితో బడ్డబాధవల్ల తెలిసివచ్చింది. పాపాయి చేతులలో నిలవటములేదు. గిరిధర్ పాపాయిని మంచంపై పడుకోబెట్టి పాలసీసాఅందిస్తున్నాడు. పాపాయి ఏడ్పు మానలేదు. పాలు త్రాగలేదు. అంతలోకే సుందరమ్మ కాఫీ ఫ్లాస్కుతో తయారయింది. బ్రతుకుజీవుడా అని గిరిధర్ పాపాయిని సుందరమ్మకు ఇచ్చి తాను మంచానికి అడ్డంగా పడుకున్నాడు. పాపాయి వచ్చి రెండురోజులైంది. అప్పటినుండి గిరిధర్‌కు కంటిమీద నిద్రలేదు. కమలే బ్రతికివుంటే తనకీ బాధవుండేది కాదు. తను రాణిని ప్రాధేయ పడాల్సిన అవసరంకూడా కల్గేది కాదు. అటురాణి, ఇటు తనూ వేరువేరు మార్గాల సునాయాసంగా జీవితాలను గడిపివేసే వారు. కమలకూ, రాణికి ఎంతో తేడా. అందులో ఒకరికిమించిన వారు ఇంకొకరు కాని కమల అతనిని ఎక్కువగా ఆకర్షించింది. ఆమె తనకు దక్కింది. స్వర్గ సుఖాలు చవిచూపించి మటుమాయమయింది.

ఆలోచిస్తూపడుకున్నగిరిధర్‌కునిద్రపట్టింది. రాణి వచ్చితనను లేపింది. మూడురోజులలో ఏదో ఒక నిర్ణయానికీ రమ్మని చెప్పివెళ్లిన రాణిరెండవ రోజునే తిరిగి రావటంలో గిరిధర్ సంతసించాడు. ఆమె నిబంధనారహితమైన వైవాహిక సంబంధానికి సుముఖురాలవుతుందని ఆశించాడు· కాని రాణిపుండుపై కారం చల్లినట్లు గడిచిన కాలాన్ని లెక్కించి చెప్పివెళ్లిపోయింది. అంతేకాదు తాను, నిర్ణయానికి రావలసిన గడువు దగ్గరపడ్డదని కూడా గుర్తు చెప్పి వెళ్లింది.

ఆమె వెళ్లిపోయింది. అతడు తనకర్తవ్యం ఏమిటా అని ఆలోచిస్తూ కూర్చున్నాడు. తాను మొదట కమలనుఏవుద్దేశ్యంతో వివాహమాడాడో ఈ నాడు అదే వుద్దేశ్యంతోరాణి కావాలని కోరుకుంటున్నాడు. చిత్ర లేఖనంలో అతడుపొందాల్సిన స్థానాన్ని ఇంకా పొందలేదు. దానికి నిర్విరామకృషి అవుసరం కృషిచేయాలంటె వుత్సాహంకావాలి. కమల కనులు మూసిన తరువాత తన వుత్సాహం పూర్తిగా నశించింది. ఈ నాడు తనను మరల యధారీతిగా వుత్సాహవంతుని చేసి తనచేత చిత్రాలు రాయించగల సామర్థ్యం ఒక్కరాణికి మాత్రమే వున్నది. అందుకే తనకు రాణికావాలి. రాణి కావాలంటే పాపాయిపోవాలి. 'శరత్‌కాబోలు అంటాడు' కాళ్లున్న ప్రతివాడూ నడువగలడు. కాని వ్రాయగలిగినప్రతివాడూ రచయిత కాలేడు. అని. అలాగే లక్షాధికారినుండి భిక్షాధికారి వరకూ అందరూ చేయగల్గినపనే పిల్లలను పెంచడం. కాని తనలా చిత్రలేఖన చేయగలవారు ఎందరు ఉన్నారు? తాను చిత్రలేఖనంమానలేడు. చిత్రలేఖనే తనజీవితాశయం. తన జీవితాశయానికి ఉన్నారు? తాను చిత్రలేఖన మానలేడు. పాపాయి అడ్డురాకూడదు. అదే తన నిశ్చయం.

అయితే పాపాయిని ఎవరికీయాలి? ఏమి చేయాలి? ఆ గర్భశ్రీమంతురాలైనతనబిడ్డను ఒక లక్షాధి కారి చేతుల్లోవుంచి తను నిశ్చింతగా జీవించలేడు. లక్షాధికారులెవ్వరికీ తన పిల్లను పెంచాల్సిన అవుసరం వుండదు. అయినా దేశంలో పిల్లలకు కరువేమీ లేదు. పాపాయిని యితరులకిచ్చి పెంచమని తనచేతగానితనాన్ని వ్యక్తపరిచేకన్నా కళ్లుమూసుకుని పాపాయిని ఏనదిలోనోపారవేస్తే మేలు. అతని కనుల ముందు సుడులు తిరుగుతూ పొంగివస్తున్న కృష్ణానది ప్రవాహం భయంకరంగా కనిపించింది. అతడు వణికిపోయాడు. శిశుహత్య మహాపాపం. అయినా హత్యదాకా ఎందుకువెళ్లాలి. ఎందరు అనాథలు ఈదేశంములో తమ నూరేళ్లూ నిండించుకొని పోవటం లేదు· ఎవరి ఖర్మఎలావుందోముందుగానే భగవంతుడు నిర్ణయించి నొసటవ్రాసిపంపుతాడు. ఏమి చేసినా మనం కారణమాత్రులం. ఈ నాడు తన బిడ్డ తల్లిని పోగొట్టుకుని దిక్కుమాలినదయింది అటువంటి వారికి అనాథశరణాలయాలువున్నయ్. పాపాయికి నిజమైన దిక్కు అక్కడే దొరుకుంది. అనుకుంటూ లేచివెళ్లి పాపాయిని చేతులలోకితీసికొని బయటికివచ్చి తలుపులువేసి అంధకారంలోకి అడుగుపెట్టాడు.


కొంతదూరంవెళ్లి ఒకసైకిల్‌రిక్షా ఎక్కాడు. పాపాయి ఒడిలో నిద్రపోతున్నది. సైకిల్‌రిక్షా సందులూ గొందులూ తిరుగుతూ చీకటిని చీల్చుకొంటూ పోతూన్నది. అతను ఆలోచిస్తూ కూర్చున్నాడు.

సైకిల్‌రిక్షా కొండప్రక్కన ఆగింది. అతడు రిక్షావానికి డబ్బులు ఇచ్చి పిల్లవానిని బుజాన వేసుకొని మెట్లు ఎక్కుతున్నాడు. అతని అదృష్టం బాగుంది. పాపాయి ఇంకానిద్రపోతున్నది. దూరంగా కనకదుర్గ గుడిలో గంటలు మ్రోగుతున్నాయ్.

ఆరోజు శుక్రవారం. గుడికి వచ్చేవారికీ పోయేవారికి విధి విరామం లేదు. గిరిధర్ పాపాయిని ఎత్తుకొని గుడివద్దకు వచ్చాడు. ఎందుకో పాపాయిని గుడిలోకి తీసుకెళ్ళ ఇష్టంలేక బయట గుడ్డవేసి పడుకోబెట్టి తాను ఒంటరిగా గుడిలోకి వెళ్ళాడు.

ఆలయ మంతా స్త్రీలతో క్రిక్కిరిసివుంది. గిరిధర్‌కు దేవీదర్శనం అంత త్వరగా కాలేదు. అతడు దుర్గకు ఎదురుగా నిలబడి "తల్లీ పాపాయికి నిజమైన దిక్కునీవే. ఈనాడు పాపాయిని ఒక అనాథశరణాలయంలో విడవాలని బయలుదేరాను. చేసేతులా చేయబోతున్న యీదారుణకృత్యానికి మనోనిబ్బరత ప్రసాదించు తల్లీ" అంటూ రెండుచేతులూ జోడించి నమస్కరించి బయటకు వచ్చాడు.

బయటకువచ్చి పాపాయి కొరకు చూశాడు. పాపాయిని పడుకోబెట్టిన గుడ్డమాత్రం వుంది. పాపాయి కనిపించలేదు. ఎవరయినా ముద్దుకు ఎత్తుకున్నారేమోనని చుట్టుప్రక్కల వున్నవారిని అడిగిచూశాడు. వారు ఎవరూ తనకు సరియయిన సమాధానం చెప్పలేదు. తను పాపాయిని అనాథ శరణాలయంలో దొంగతనంగా వదలిరావాలని సంకల్పించుకొని వచ్చాడు. తీరా తాను అంత శ్రమపడకుండానే పాపాయి మాయమైంది. తనకు శ్రమతగ్గిందికదా అని సంతసించి తేలికపడ్డ హృదయంతో చేతులు దులుపుకొని వచ్చినదారిన వెళ్లిపోక అతడు కాళ్లూ



మహాబలిపుర శిల్పం    యస్. వి. సత్యనారాయణ

చేతులా ఆడక ఏదో ప్రాణపదమైన దానిని పోగొట్టుకొన్నట్లు కాలుకాలిన పిల్లిలా అటూ ఇటూ తిరుగుతూ అడిగిన వారినే అడుగుతూ, తిరిగిన చోటునే తిరుగుతూ చాల ప్రొద్దుపోయే వరకూ గుడిప్రాంగణములోనే వుండిపోయాడు. ఇంక పాపాయి తనకుదొరుకుతుందన్న ఆశ నశించి వికార వదనముతో ఇంటిదారి పట్టాడు.

వీధివెంట కొంతదూరం వెళ్లి ఒకలైటు స్తంభంవద్ద ఆగిపోయాడు. ఆ స్తంభానికి కాస్త దూరంగా పేవ్మెంటుపైన ఎవరో బిచ్చగాళ్లు పడుకొని వున్నారు. వారికి భవనాలు లేవు. ఆస్తిపాస్తులు లేవు. వారి బ్రతుకు అంతా ఆ బజార్లోనే. అయినా హాయిగా నిశ్చింతతో నిద్రించగలరు అనుకొంటూ అతడు ఇంకా కొంత ముందుకు వెళ్లాడు. అక్కడ చలీ చాలని దుస్తులలో అర్ధనగ్నంగా వున్న ఒకస్త్రీ నిద్రిస్తున్నది. ఆమె పక్కనే ఒక పసివాడు ఆమె రొమ్ములకు అంటుకొని పడుకొనివున్నాడు. ఆమె తనహస్తాన్ని పసిబిడ్డపై వుంచి నిశ్చింతగా నిద్రిస్తున్నది. ఆహస్తం అలావుండగా ఆబిడ్డను అంటుకోను యముునకు కూడా సాధ్యంకాదు. ఇంకా రెండడుగులు వేశాడు. అక్కడ ఒక ఒక పురుష రూపం పండుకొనివున్నది. ఆరూపానికి రెండువేపులా ఇదరు పిల్లలు పడుకొని వున్నారు. బహుశా వాళ్లందరూ కలసి ఒక కుటుంబమయి వుండాలి. వారికి తెల్లారిలేస్తే ప్రతీదీ ఒక పెద్ద సమస్య అయినా వారు తమ బిడ్డలను వదలుకోరు. వారి సంతానమే వారి సౌభాగ్యం. తనపాపాయి గుర్తు కొచ్చింది. కళ్లవెంట జలజలా నీటిచుక్కలు రాలాయి. అతడు తనజేబులో చేయిపెట్టి రెండు నోట్లుతీసి వారి తలక్రిందవున్న పాతగుడ్డల క్రిందవుంచి చరచరా ముందుకు నడచాడు. కొంతదూరం వెళ్లగానే రెండు కుక్కలు భవ్ భవ్ మని ఎరిగెత్తు కొచ్చినవి. అతడు అవి తనమీదకే వస్తున్నవని ఆగిపోయాడు. కాని ఆకుక్కలు తనప్రక్కనవున్న మురుగు కాలవవైపు పరిగెత్తి రెండు కుక్కలూ కలసి ఒక పందిని వెంబడించాయి. పందికొంతదూరం వరకూ పరిగెత్తి ఇంక తన పిల్లలు పరిగెత్తలేక పోవటంచూసి ఎదురు తిరిగి కుక్కలను ఎదిరించింది. పందిపిల్లలు మాత్రం పారిపోయాయి. కుక్కలు ఇకం గత్యంతరంలేకపందిని ఎదిరించే సాహసములేక ధైర్యంతో మొరుగుతూ వచ్చిన దారిని పట్టినయ్ స్వభావ సిద్ధంగా పంది పిరికి జంతువు. కాని పిల్లల రక్షణ విషయంలో దానంతధైర్యం పౌరుషం మరేజంతువుకూ వుండదేమో ? పిల్లల కొరకు తన ప్రాణాలనయినా ఇవ్వను సిద్ధపడ్డ పందిని చూసి అతడు సిగ్గుపడ్డాడు. ఛీ— తన్ను ఆ పందికంటే హీనం అనుకుంటూ వడక సాగించాడు.

ఆ రాత్రి అతనికి ఏదో భూతం ఆవహించింది. తెల్లవార్లూ తిరుగుతూనే వున్నాడు. కాళ్ళు నొప్పులు లేవు.. తెల్లవారుఝాము చలి అతని దరి చేరటం లేదు. తిరిగి తిరిగిసూర్యోదయ కాలానికి కృష్ణానది ఒడ్డుకు చేరుకున్నాడు.

నదిలో ముఖం కడుక్కుని రెండు గుక్కలు నీరుత్రాగి మరల వెనుకకు తిరిగి బయలుదేరి పోలీసు స్టేషనుకు వెళ్ళాడు.

"రండి కూర్చోండి. రాత్రి ఏదో పనితొందరలో వుండి మీతో ఎక్కువగా మాట్లాడలేదు. అన్నట్లు మీ పిల్ల ఎలా మిస్సయిందండీ?" అన్నాడు పోలీసు ఇనస్పెక్టర్.

గిరిధర్ జరిగినదంతా వారికి వినిపించి తన భారాన్ని కొంత తగ్గించుకున్నాడు. జరిగినదంతా వింటూ సబిన్స్పెక్టరు కాఫీ తెప్పించాడు. ఇద్దరూ కాఫీగ్లాసులు ఖాళీచేస్తూ కథ ముగించారు. అంతా విని సబిన్స్పెక్టరు "చూడండి గిరిధర్‌గారూ! మన జీవితంలో పిల్లలనే కాదు దేని నయినా పోగొట్టుకోవడం చాలా సులభం. తిరిగి సంపాదించటంలోనే వుంది మన తెలివితేటలు. పోయిం తరువాత తిరిగి రావు. చూడండి మీరు ముందు త్వరపడి రాణిని పోగొట్టుకున్నారు. అయినా అధైర్యపడకండి. మీ పాపాయిని దొంగిలించాల్సిన అవసరం ఎవరికీ ఉండదు. మీరు ధైర్యంగా ఉండండి. ఏదయినా సమాచారం తెలిస్తే మీ అడ్రసుకు తెలియపరుస్తాను. మీరు ఇంక యింటికి వెళ్ళి విశ్రాంతి తీసుకోండి." అంటూ అతని భుజాన తట్టి తన పనిలో మునిగిపోయాడు. గిరిధర్ తేలికయిన హృదయంతో స్టేషనునుండి బయటకు వచ్చాడు.

పోలీసు స్టేషనునుండి బయటకు వచ్చిన గిరిధర్ నేరుగా యింటికి వచ్చి స్నానం చేశాడు. మాసిన గుడ్డలు తీసివేసి ఇస్త్రీచేసిన సిల్కు పైజమా లాల్చీ ధరించి సిగరెట్ ముట్టించి కుర్చీలో కూర్చున్నాడు. అతనికి కాఫీ త్రాగా లనిపించింది. కాఫీ అనుకోగానే రాణి అతని కళ్ళముందు కనుపించింది. కమలకన్నారాణి అతని కెక్కువ ప్రేమతో కాఫీ యిచ్చేది. బహుశా యీనాడుకూడా రాణి కాఫీ పట్టుకువచ్చి వుండవచ్చు. తను యింట్లో లేనందున నిరాశతో వెళ్ళిపోయి వుంటుంది. ఆమె ఒక వింతవ్యక్తి. ఆమె తత్వమే అర్థంకాదు. ఎంత వింతవ్యక్తి కాకపోతే స్త్రీఅయి జన్మించికూడా పసిపాపనుతండ్రినుండిదూరముచేయ తలపెట్టటమేమిటి?

రాత్రినుండి ఆవేదనలో అణగివున్న కాళ్ళనొప్పులూ నడుము నొప్పులూ, తెల్లారి విజృంభించాయి. మెల్లగా యీజీచేర్‌లో వెల్లకిలా పడుకున్నాడు. ఎదురుగా ఏనాడో తాను చిత్రించిన మేనకా విశ్వామిత్రుల చిత్రం కనుపించింది. మేనక బిడ్డను చేతులో పట్టుకుని "నీ బిడ్డను నీవే తీసుకో. నా లోకం నే వెళ్ళాలి" అంటూన్నది విశ్వామిత్రునితో. విశ్వామిత్రుడు "నా కేమి సంబంధం ఏ బిడ్డను నీవే తీసుకుపో నాకు చూపకు." అంటూ తన దండచేతిని తన ముఖానికి అడ్డంగా చేసుకుని రెండవ చేతితో ఆమెను వారిస్తున్నాడు. గిరిధర్ చూస్తుండగానే మేనక కమలగా మారింది. చేతిలోని బిడ్డ తన పాపాయిగా మారి, కెవ్వున కేకవేసిగుక్కపట్టి ఏడుస్తున్నట్లు వినిపించింది. అతని మనస్సు కలతచెంది, దిగ్గున లేచి కూర్చుని, "ఛీ! మహాపాపులు" అన్నాడు గంభీరంగా.

"ఎవరా మ హా పా పు లు?" సన్నని కంఠం అతని నిబ్బిళ్ళుపడ్డ చెవులకు సోకింది.

"ఎవరా? కనుపించటములేదే? స్వయంకృతాపరాధాన్ని అనుభవించవెనుకాడే పిరికిపందలు. మహాపాపికాక మహామునిఎలా అవుతాడు? సృష్టికి ప్రతిసృష్టి చేయగల మహానీయుడు, విశ్వామిత్రుడు తన కన్నబిడ్డను కాననాన విడువకపోతే, కనికరించి పెంచలేదా? ఆపాటి శక్తికూడా అతనిలో లేదా? పోనీ అందాల రాసి, దేవవేశ్య మేనక కయినా హృదయం లేదా?"

"లేకేం? వుంది. కానీ పరిస్థితుల ప్రభావం అలాంటిది. ఆవేశంలో అంటున్నారేకానీ, ఆలోచిస్తే అర్థంకాకపోదు నిజానిజాలు." ఆశ్చర్యంతో అతనువెనుదిరిగి చూశాడు. వెనుక రాణి ఒక కుర్చీలో కూర్చుని వున్నది, ఇంతకు ముందు ఎవరు పాపులు? అన్న మాటలుకూడా రాణివే నని అతనికి అర్థమయింది. ఆమెవచ్చి ఎంతసేపయి అతనికి తెలియలేదు.

"నాకు చాలా సంతోషంగా వుంది యీనాడు. ఇల్లంతా నాదే అనిపిస్తున్నది. నా కోర్కె యీ నాటికి తీరింది" అంది రాణి.

"ఆ! తీరింది'.' పెళుసుగా రాలాయి మాటలు.

"ఏమిటో, దీర్ఘాలోచనలో వున్నట్లున్నారు? సంతోషసమయంలో సరదాగా మాట్లాడక, ఏమిటా మూగనోము?" అంది రాణి. గిరిధర్ అసహ్యంచుకుంటూ, ఆమెకేసి చూశాడు.

"ఛీ! నీ వింకా బ్రతికే వున్నావా? నీకు చావు రాదు కదూ?" అని అనుకుంటున్నారు కదూ? అంది రాణి.

"అవును. నీవు పోయినా, నాకుపాపాయివుంటే నే నెంతో సంతోషించేవాడిని"

"అవును. పురుషజాతే అంత. స్త్రీలను తమ కోసం తేలికగా బలి చేస్తారు."

అతను మాట్లాడలేదు.

గిరిధర్! మీరు ఆగ్రహంలో మాట్లాడుతున్నారు. కాస్త శాంతించి, ఆలోచించి చూడండి. ఏది మీ జీవిత సౌఖ్యాలకు మంచిమార్గమో బోధపడుతుంది."

"నన్నింక బాధించకు రాణీ! నే నన్నీ ఆలోచించాను. నేను పాపాయి లేందే జీవించి, సుఖించలేను ఆ జీవితంలో అమరత్వం ప్రసాదించిన కమలకు ద్రోహం తలపెట్టలేను. పాపాయి నాకు లేకుండాపోయిననాడు ఈ లోకంలో నా కేమీ పని లేదు. ఆ మాట ఎప్పటికీ మరువకు."

"ధన్యజీవి. నిజంగా కమల ధన్యజీవి. ఆమెను మీరు యీనాడుకూడా అంతగా ప్రేమించటములోనే వున్నది ఆమె ధన్యత. అంత అదృష్టం యింకెవ్వరికీ రాదు. మీ హృదయసీమను స్వేచ్ఛగా విహరించి, ఏలిన ఆమె స్థానాన్ని ఇంకొకరు ఏ పరిస్థితిలోనూ పొందలేరు."

"ఆమె ధన్యజీవి. అందుకే ఆమె తను ధన్యురాలయి, నన్ను బాధ పడమని శపించింది."

"ఆమె ఏ లోకంలో వున్నా మిమ్మల్ని శపించదు. పైగాకాసి రక్షిస్తూంది."

"ఇదేనా రక్షణ? ఆమె కన్నబిడ్డను నే చేతులారా పారవేసుకుంటుంటే ఏమీ సంబంధం లేనట్లు వూరుకుంది. ఆమె రక్షణకు నిదర్శనాలు కనుపించవు. కమల తన ప్రతిబింబం ఆ పాపాయిలో నింపి పోయింది. నేను తెలుసుకోలేక, అధముడనై పాపానికి ఒడిగట్టాను. నేను చేతులారా అలాంటి మహాపాపాన్ని చేయకుండా పాపాయిని ఎవరో ఎత్తుకు పోయారు. కానీ ఫలితం అనుభవించకతప్పదు. ఈనాడు పాపాయిరోదనే శాపాలుగా మారి నన్ను సాధిస్తున్నాయ్. రాణీ! నీ దారిన నీవు వెళ్ళు. నా పాపాయి కోసం నే వెడతాను."

"ఎక్కడికి వెడతావ్?"

"పాపాయి కోసం. దొరికిందా సరేసరి లేకపోతే నేనూ నా కమల వద్దకు వెడతా."

"అలా చేసి నన్ను నిరాశ పరచకండి. నేను కమల స్థానాన్ని పొందలేనని ఏనాడో అనుకున్నాను. అయినా, నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నా. మీరు నన్ను కరుణించండి. మీ పాదాలవద్ద కొంత స్థానం యిచ్చి ధన్యురాలను చెయ్యండి. మన పాపాయి మన యింట్లోనే వున్నది. పదండి, మన యింటికి వెడదాం."

"పాపాయి మీ యింట్లోనే వున్నదా?"

"నా యింట్లో కాదు, మన యింట్లో. ఆ పాపాయి మన పాపాయి. నన్ను క్షమించండి" అంటూ ఆమె అతని పాదాలపై వ్రాలింది.

"రాణీ! నీవు సామాన్యురాలవు కావు, నిజంగా దేవతవు. ఈనాటినుండి పాపాయికి నిజమయిన తల్లివి నీవే. నీ కరుణకు పాత్రురాలయిన పాపాయి ఎంత అదృష్టవంతురాలో చూడు? రాణీ నిజంగా గతాన్ని మరచి, నన్ను క్షమించగలవా?"

"వూరుకోండి, అలా మాట్లాడకండి? నే చిన్నదానను. మీరే నే చేసిన తప్పులు క్షమించి ఏలుకోవాలి" అంటూ ఆమె తల అతని మోకాళ్ళపై ఆనించి, పాదాలు చేతులతో తాకుతూకూర్చున్నది.

"నిజంగా నీవే ధన్యజీవివి రాణీ!" అంటూ గిరిధర్ సజల నేత్రాలతో ఆమె శిరస్సున చెయ్యివేసి నిమురుతున్నాడు.

"అమ్మా పాపాయి గోలపెట్టి ఏడుస్తున్నది. మీరు రండి." అంటూ లోపలకువచ్చిన సుందరమ్మ వారిద్దరినీ చూసి, సిగ్గుతో తలవంచి బయటకు వెళ్ళింది.

✱